# ఈతకు వెళ్లి గల్లంతైన సుకుమార్ మృతదేహం లభ్యం



వరదయ్యపాలెం, జూలై 14, ప్రభాతవార్త

మండలంలోని మరదవాడలో విషాదం,ఆదివారం మధ్యాహ్నం జడ సుకుమార్ (22), సరదాగా స్నేహితులతో ఈతకు వెళ్లి గల్లంతు అయ్యాడు. తండ్రి జడ మణి, బిఎన్ కండ్రిగ మండలం, నెలవాయి గ్రామానికి చెందిన సుకుమార్ అవంతి ప్రైవేట్ కంపెనీ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. తన ముగ్గురు స్నేహితులతో కలిసి ఆదివారం సరదాగా మునగడానికి వెళ్లి గల్లంతైన పరిస్థితి, వరదయ్యపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని మరదవాడ గ్రామం సమీపంలో ఉన్న క్వారీ గుంట వద్దకు స్నానం చేయడానికి వెళ్లారు. స్నానం చేస్తున్న సమయంలో జడ సుకుమార్ లోతైనా క్వారీ గుంటలో మునిగిపోయాడు. సమాచారం అందుకున్న వరదయ్యపాలెం పోలీసులు ఎస్ఐ మల్లికార్జున్ తమ సిబ్బందితో ఘటనస్థలానికి చేరుకున్నారు. అనంతరం ఏపిఎస్డిఆర్ఎస్ భద్రతా దళాలు రంగంలోకి దిగగా గత మూడు రోజుల నుంచి గాలింపు చర్యలు చేపట్టారు, ఎట్టకేలకు నీటిలో మునిగి మృతి చెందిన సుకుమార్ మృతదేహాన్ని మంగళవారం మధ్యాహ్నం బయటకు తీశారు. సుకుమార్ మృతి పట్ల సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దిగ్భ్రాంతికి లోనయ్యారు, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని ఆ కుటుంబాన్ని ఓదార్చారు.

తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## సామాన్యుడికే
# శ్రీవారి దర్శనం ప్రాధాన్యత

-దాతల సౌకర్యాల విధానంలో మార్పులు
- గంగమ్మ ఆలయ అభివృద్ధికిరూ.2.50కోట్లతో టెండర్
-రూ.6.31 కోట్లతో తిరుమలలో శాశ్వత షెల్టర్లు, క్యూలైన్లు



తిరుమల,జులై 14ప్రభాతవార్తప్రతినిధి:

ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాన్ని మరింతగా సామాన్యభక్తుడిగా సులభతరం చేయడంలో భాగంగా దాతల సౌకర్యాల విధానంలో మార్పులు చేస్తూ టిటిడి బోర్డు నిర్ణయించింది. ఈ నూతన విరాళాల విధానం మంగళవారం అర్ధరాత్రి నుండి అమలులోకి వచ్చింది. భక్తులకు ఆమోదయోగ్యంగా ఉండేలా నూతన పాలసీని తీసుకొచ్చారు. సామాన్య భక్తులకు దర్శనంలో ప్రాధాన్యం ఇచ్చేందుకు దాతల సౌకార్యల నిబంధనలు తగ్గించామని టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు, ఈఓ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. మంగళవారం అర్ధరాత్రి నుండి ఈ నూతన విధానం అమలులోకి వచ్చిందని వెల్లడించారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ అమ్మ ఆలయంలో ముఖ మండపంపై సాలహారం నిర్మాణం, మిగిలిన ప్రాకార గోడ నిర్మాణానికి 2.50 కోట్లతో టెండర్ కు ఆమోదించారు. మంగళవారం తిరుమలలో టిటిడి బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశం వివరాలను ఛైర్మన్ బిఆర్నాయుడు మీడియాకు వెల్లడించారు. అజెండాలోని 72 అంశాలను చర్చించారు. 6.31 కోట్లతో తిరుమలలోని ఏటీసీ వద్ద ఎస్ఎస్డీ టోకెన్స్ భక్తుల కోసం శాశ్వత క్యూ లైన్లను నిర్మిస్తామన్నారు. కుమారధార, పసుపు ధార వద్ద .2.77 కోట్లతో బ్రిడ్జి నిర్మాణంతో పాటు, గ్రీన్ ఎనర్జీ అభివృద్ధి కోసం జిఎన్సి వద్ద 800 కిలో వాట్స్ విండ్ మిల్ ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. టిటిడి క్యాంటీన్ల విభాగంలో ఉన్న 65 సర్వర్ల పోస్టులను క్యాటరింగ్ సూపర్‌వైజర్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో బోర్డు సభ్యులు, టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి,జెఈఓ డాక్టర్ ఎ.శరత్, సివిఎస్ఓ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 99.95 శాతం ఓటర్ల వివరాలు డిజిటలైజేషన్ పూర్తి

## వంద శాతం పూర్తి చేయడమే లక్ష్యంగా విధులు : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్‌కుమార్



రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్‌కుమార్.

### 'సర్' షెడ్యూల్ సవరింపు

**- జులై 24 వరకు ఇంటింటి సర్వే**

*ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ(సర్) కార్యక్రమం షెడ్యూల్‌ను సవరించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. ఎలక్షన్ కమీషన్ సవరించిన షెడ్యూల్ మేరకు బిఎల్ఓలు ఇంటింటి సర్వే కార్యక్రమంను జులై 24 వరకు కొనసాగించాలని, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణలను జులై 24 నాటికి పూర్తి చేయాలని ఎలక్షన్ కమీషన్ సూచించిందన్నారు. అలాగే ముసాయిదా ఓటర్ల జాబితా జులై 31వ తేదీన ప్రచురించబడుతుందని, తదుపరి జులై 31 నుండి ఆగస్టు 30వ తేదీ వరకు క్లైయిములు, అభ్యంతరాలు స్వీకరిస్తారని, వాటి పరిష్కారం సెప్టెంబర్ 28 నాటికి పూర్తి చేసి 3 అక్టోబర్ 2026వ తేదిన తుది ఓటరు జాబితా ప్రకటించబడుతుదని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని అర్హులైన ప్రతి ఓటరు ఇంటింటి సర్వే సమయంలో బిఎల్ఓలకు పూర్తి సహకారం అందించాలని, వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని కలెక్టర్ కోరారు.*

చిత్తూరు, జులై 14 ప్రభాతవార్త:

జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) కార్యక్రమం వేగంగా కొనసాగుతుందని, ఇప్పటికే ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియ 99.95 శాతంకు చేరుకుందని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో మంగళవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 13,40,126 మంది ఓటర్లు వుండగా 13,30,675 ఎన్యుమరేషన్ ఫారాలు అంటే 99.97 శాతం పంపిణీ చేయడం జరిగిందని, జిల్లాలో ఇప్పటి వరకు 13,39,054 ఫారాలను డిజిటలైజేషన్ చేయడంతో 99.92 శాతం పురోగతి సాధించామన్నారు. చిత్తూరు, నగరి, జిడినెల్లూరు నియోజకవర్గాల్లో వంద శాతం, పలమనేరు 99.99, పూతలపట్టు 99.95, కుప్పంలో 99.59 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యిందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇప్పటి వరకు 41,503 మంది మృతి చెందినట్లు, 53,694 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్ళినట్లు, 17,675 మంది ఇతర ప్రాంతాల్లో ఇప్పటికే ఓటర్లుగా నమోదై వున్నారని, అలాగే 21,865 మంది 'సర్' ప్రక్రియకు గైర్హాజరు అయ్యారని, 197 ఇతర కేసులను గుర్తించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 1,34,934 మందిని అన్‌కనెక్టబుల్‌గా గుర్తించడం జరిగిందని, తుది పరిశీలన అనంతరం ఈ సంఖ్యలో మార్పు వుండే అవకాశం వుంటుందన్నారు. అలాగే జిల్లాలో 1,511 మంది బిఎల్ఓలు విధులు నిర్వహిస్తున్నారని, ప్రతి వారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నామని, ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా సవరించిన షెడ్యూల్ మేరకు జులై 31వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేస్తున్నామన్నారు. అలాగే ఓటర్ల వివరాల్లో మార్పులు, సవరణలు అవసరమైన వారు ఎన్నికల సంఘం అందుబాటులోకి తీసుకువచ్చిన 'బుక్ ఎ కాల్ విత్ బిఎల్ఓ' సేవను వినియోగించుకోవాలని, అలాగే ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంను విజయవంతం చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేష్, డిఆర్ఓ కె.మోహన్‌కుమార్, రాష్ట్ర ఆమ్ ఆద్మీపార్టీ ప్రధాన కార్యదర్శి కె.బాలసుబ్రమణ్యం, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, జిల్లా బిఎస్‌పి ఇన్‌ఛార్జీ బి.లోకనాథం, రాష్ట్ర తెలుగుదేశం మాజీ అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్, వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎం.విజయసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్‌బాబు, జనసేన ప్రతినిధి దేవినేని యశ్వంత్, ఎలక్షన్ సెల్ సూపరిటెండెంట్ రాజేంద్ర, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మామిడి రైతుకు సబ్సిడీ అందేలా చర్యలు

**- కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం**

చిత్తూరు, జులై 14 ప్రభాతవార్త:



జిల్లాలో ప్రతి ఒక్క మామిడి రైతుకు ప్రభుత్వం అందించే సబ్సిడీ అందేలా పక్కా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో మంగళవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ఉద్యానవన, మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారులతో మామిడికాయల సేకరణ పురోగతి, ప్రభుత్వం అందించే సబ్సిడీ, అర్హులైన రైతుల గుర్తింపు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మామిడి పంట పండించిన ప్రతి రైతు పంటకు సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత కల్గిన రైతుల జాబితాను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ఒకొక్క అర్హత కల్గిన రైతుకు అందించే సబ్సిడీ పారదర్శకంగా, నిజమైన లబ్దిదారులకు చేరేలా ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పరిశీలించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దీని కోసం మండల స్థాయిలో వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది సంయుక్త బృందాలుగా ఏర్పడి ప్రతి గ్రామంలో మామిడి పంట పండించిన రైతులను గుర్తించాలన్నారు. మామిడి పంటకు సంబంధించిన ప్రతి నమోదుకు ఈ-క్రాప్ వివరాలతో సరిపోల్చి అవసరమైన చోట భౌతిక పరిశీలన నిర్వహించాలన్నారు. అలాగే కేవలం ఈ-క్రాప్ నమోదుపైనే ఆధారపడకుండా క్షేత్ర స్థాయిలో వాస్తవంగా పంట వుందా! లేదా! అనే అంశాన్ని నిర్ధారించాలన్నారు. ఈ-క్రాప్‌లో నమోదు లేకపోయినా భౌతికంగా పంట వున్నట్లైతే సంబంధిత నిబంధనల ప్రకారం ఈ-క్రాప్ నమోదు పూర్తి చేసి అర్హత కల్పించాలన్నారు. అలాగే ఈ-క్రాప్‌లో రైతు పేరు నమోదై వుండి రైతు మృతి చెందిన సందర్భంలో వారి కుటుంబసభ్యులు పంటను విక్రయించి వుంటే మరణ ధృవీకరణ పత్రం, రెవెన్యూ శాఖ ధృవీకరణ, ఆధార్ తదితర ఆధారాలను పరిశీలించి నిబంధనల మేరకు అర్హత నిర్ణయించాలన్నారు. మామిడి పంట పండించిన ప్రతి ఒక్క రైతు ప్రభుత్వ సహాయానికి దూరం కాకుండా నిష్పక్షపాతంగా పరిశీలించాలని, అర్హులైన రైతులందరికీ సబ్సిడీ అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీ, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సతీష్, మార్కెటింగ్ శాఖ ఎడి పరమేశ్వర్, హార్టికల్చర్ అధికారి కోటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాల పరిరక్షణకై...
# సంతకాల సేకరణ ఉద్యమం చేపడతాం

**- పరిరక్షణ కమిటీ అధ్యక్షులు బి.కె.ప్రసాద్**



వెంకటగిరి, జూలై 14 ప్రభాతవార్త:

పట్టణ నడిబొడ్డున ఉన్న సమితి స్థలంతో పాటు, జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడామైదానం భూకబ్జాదారుల పరం కాకుండా ప్రజలందరూ అడ్డుకోవాలని ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు బి కే ప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న తహసిల్దారు పి.శిరీషని కలిసి సమితి స్థలం అని తెలిపే అన్ని రకాల డాక్యుమెంట్లు ఉన్నందున వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరారు. సమితి భవనాల నిర్మాణం కొరకై అప్పటి బీడీవో ప్రైవేటు వ్యక్తుల నుంచి స్థలం కొనుగోలు చేసిన డాక్యుమెంట్లు, సమితికి చెందిన స్థలం అని తెలియపరుస్తున్న ఎఫ్ఎంబి స్కెచ్‌లు, విశ్వోదయ కళాశాల కొరకై కొనుగోలు చేసిన డాక్యుమెంట్లలో కూడా ఉత్తరపు హద్దు ప్రభుత్వ స్థలంగా పేర్కొనబడిన అంశాలను గతంలో రెవెన్యూ కోర్టులో దృష్టికి తెచ్చామని వీలైనంత త్వరగా రెవెన్యూ రికార్డులలో మార్పులు చేస్తూ సమితి స్థలంగా గుర్తించాలని కోరారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ప్రభుత్వ ఆస్తుల సమితి స్థలాలు కానీ, జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడామైదానం కానీ పూర్తిగా ప్రభుత్వానికి చెందినవేనని వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత వెంకటగిరి ప్రజలందరిపై ఉందని గుర్తు చేశారు. అబ్దుల్ కరీం సాహెబ్ నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసిందని అప్పటి రెవెన్యూ అధికారుల అలసత్వంతో వారి పేర్లు అలాగే కొనసాగాయని అన్ని రకాల రికార్డులు ఉన్నందున సమితి స్థలాలుగా పరిగణించాలన్నారు. వారసులుగా చెప్పబడుతున్న వారి వద్ద ఎలాంటి ఆధారాలు లేనట్లు తెలిపోయిందన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం స్థలాన్ని కూడా రికార్డుల్లో ఐదుగురి పేర్లతో నమోదు చేసుకున్నారని ఈ స్థలం ప్రభుత్వానికి చెందినదని జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడా మైదానం కొరకు కేటాయిస్తూ గతంలో అధికారులు ప్రొసీడింగ్స్ కూడా ఇచ్చి ఉన్నారని తెలియ జేశారు. త్వరలో పెద్ద ఎత్తున సంతకాల సేకరణ ఉద్యమం చేపడతామని తెలిపారు. పరిరక్షణ సమితి సభ్యులు ఎస్వీ నరసింహులు మాట్లాడుతూ ఈ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న వారంతా ప్రజా సంఘాల నాయకులు గానీ, ప్రభుత్వ ఉద్యోగాలు చేసి విశ్రాంత జీవితం గడుపుతున్న మేము గానీ నిస్వార్థంగా పోరాడుతున్నామని తెలిపారు. వెంకటగిరి పట్టణ ప్రజల భవిష్యత్తు అవసరాల కొరకు క్రీడా మైదానాలు, ప్రభుత్వ స్థలాలు కాపాడుకోవాలన్నారు. పట్టణంలో ఉన్న విలువైన ప్రభుత్వ స్థలాలను కొందరు కబ్జా చేస్తున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీకళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ వివి రమణారెడ్డి, విశ్వోదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి అల్లం రాజా, ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు గౌస్ బాషా, రైతు కూలీ సంఘం నాయకులు జి కృష్ణారెడ్డి, వివి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం రెస్కో ఎండిగా సోమశేఖర్ కొనసాగింపు



కుప్పం, జూలై 14 ప్రభాతవార్త.

కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంఘం( రెస్కో) మేనేజింగ్ డైరెక్టర్ గా సోమశేఖర్ ను కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి విజయానంద్ మంగళవారం ఉత్తర్వులను జారీ చేశారు. రెండేళ్ల పాటు కాలపరిమితిని పొడిగిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2028 ఏప్రిల్ 24 దాకా రెస్కో ఎండిగా సోమశేఖర్ బాధ్యతలను నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రెస్కో ఎండిగా సోమశేఖర్ అందిస్తున్న సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయనను రెస్కో ఎండిగా కొనసాగించాలని నిర్ణయం తీసుకుంది .

# శివరాత్రిని తలపించిన శ్రీకాళహస్తి

## కొనసాగుతున్న అమావాస్య రద్దీ




శ్రీకాళహస్తి,జూలై 14 ప్రభాతవార్త:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం అమావాస్య రద్దీ కొనసాగింది. ఉదయం నుంచి ఆలయంలో ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది. అధికారులు,పాలకుల అంచనాలకు అందని భక్తజనం కదలి వచ్చారు. అయితే వచ్చిన భక్తులందరికి దర్శనం అవకాశం కల్పించారు. సోమవారం రాత్రి 11.30గంటల వరకు దర్శనానికి అనుమతించారు. సాధారణంగా 9.30 గంటలకే ఆలయాన్ని మూయాలి. అలాంటిది వచ్చిన ప్రతి భక్తుడు దర్శనం చేసుకునేందుకు వీలు కల్పించారు. అయితే మంగళవారం అదే రద్దీ కొనసాగటంతో రూ.5వేల రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకునే భక్తులకు పూజా సామగ్రి అందించటం ఆలస్యం అయ్యింది. దాంతో ఆ పూజలకు హాజరైన భక్తులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. అంతేకాక ఆన్‌లైన్లో టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులకు సహస్రలింగేశ్వరుని సన్నిధి వద్ద కింద కూర్చొబెట్టారని భక్తులు వాపోయారు. రాహుకాల సమయంలో అధికారుల అంచనాలకు మించి భక్తులు వస్తున్నారు. దాంతో వారికి కల్పించాల్సిన సదుపాయాలు అందించాల్సి వెసులుబాట్లును అందించటంలో దేవస్థానం వెనుకంజ వేస్తుంది. ఆలయానికి అత్యధిక ఆర్థిక రాబడి వస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు వచ్చే భక్తుల మనోభావాలుదెబ్బతినకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉంది.రాహుకాల సమయం దాటిపోతున్నా పూజాసామగ్రి అందకపోవటంతో భక్తులు తీవ్రమనోవేదనకు గురయ్యారు.

**చైర్మెన్,ఇఓ పర్యవేక్షణ భేష్:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం, మంగళవారం అధికారుల అంచనాలకు మించి భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చిరు. అయితే సోమవారం మాత్రం శివరాత్రి పర్వదినానికి కూడా రాని విధంగా భక్తులు కదలి వచ్చారు. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది. వచ్చిన భక్తులను నిరాశకు గురికాకుండా దర్శనంతో పాటు అభిషేకాలకు అవకాశం కల్పించారు. ఆలయంలో ఓ వైపు గర్భగుడి వద్ద చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్ ఉదయం నుంచి రాత్రి ఆలయం మూసే వరకు తిష్టవేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అలాగే ఆలయంలో ఇఓ బికె వెంకటేశులు క్యూలైన్లలో పర్యవేక్షిస్తూ పసిపిల్లలకు పాలు, బిస్కెట్లు, మంచినీళ్ళు, మజ్జిగలను అందించారు. సుమారు రాత్రి 11.30 గంటల వరకు ఆలయంలో దర్శన భాగ్యం కల్పించారు. దాంతో భక్తుల నుంచి ప్రసంశలు అందుకున్నారు.

**నిరుపేద భక్తులకు రాజగోపురం వరం:**

దూర ప్రాంతాల నుంచి వచ్చిన శివభక్తులకు పుణ్యక్షేత్రంలోని లాడ్జీల యజమానులు రద్దీ రోజుల్లో విపరీతమైన రేట్లతో దడ పుట్టించే వారు. ప్రస్తుత ఇఓ బికె వెంకటేశు బాధ్యతలు చేపట్టిన తరువాత సామాన్య భక్తులు సెద తీరటానికి రాజగోపురం పచ్చికపై అవకాశం కల్పించారు. దాంతో నిరుపేద భక్తులు ఇక్కడ రాత్రి వేళల్లో కునుకు తీస్తున్నారు. పక్కనే స్వర్ణముఖి ఒడ్డున స్నానపు గదులుండటంతో అక్కడ స్నానమాచరించి స్వామి దర్శనానికి వెళుతున్నారు.

## దామినేడు పీహెచ్‌సీపై
# జాతీయ మానవ హక్కుల కమిషన్ తనిఖీ

తిరుపతి రూరల్, జూలై 14, ప్రభాతవార్త



తిరుపతి రూరల్ మండలం దామినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) న్యూఢిల్లీకి చెందిన జాతీయ మానవ హక్కుల కమిషన్ సంయుక్త కార్యదర్శి ఎన్. దేవేంద్ర కుమార్ మంగళవారం సందర్శించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ఆయన పీహెచ్‌సీని పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పరిశుభ్రత పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా మహిళల ఆరోగ్యానికి కీలకమైన హెచ్‌పీవీ టీకా కార్యక్రమం అమలుపై వివరాలు సేకరించారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ ద్వారా గర్భాశయ కేన్సర్‌ను నివారించవచ్చని, ఇది ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమంగా కొనసాగుతోందని అధికారులు తెలిపారు. పర్యటనలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. బాలకృష్ణ నాయక్, జిల్లా ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ అధికారి డా. తులసీదాస్ పాల్గొన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారులు డా. సుకన్య, డా. జుబైర్ అహ్మద్ కేంద్రంలో జరుగుతున్న ఆరోగ్య కార్యక్రమాలు, రోగుల సేవలు, టీకాల పురోగతిపై వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం మానవ హక్కుల పరిరక్షణలో భాగమని దేవేంద్ర కుమార్ పేర్కొన్నట్లు సమాచారం. సేవల మెరుగుదలకు అవసరమైన సూచనలు చేసినట్లు తెలిసింది. జాతీయ మానవ హక్కుల కమిషన్ దేశంలో ప్రజల హక్కుల పరిరక్షణ, సేవల పర్యవేక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న సంస్థగా గుర్తింపు పొందింది .

15 CTR 2:15 CTR 2.qxd 7/15/2026 1:37 AM Page 1



# ఎస్సీ రైతులకు వేరుసెనగ విత్తనాలు పంపిణీ



యాదమరి, జులై 14 ప్రభాతవార్త:

జాతీయ ఆహార నూనెల మిషన్–నూనె గింజల పథకం బ్లాక్ డెమోన్స్ట్రేషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం యాదమరి మండలం బొడగుట్టపల్లి రైతు సేవా కేంద్ర పరిధిలోని ఎస్సీ రైతులకు మండల వ్యవసాయ శాఖ అధికారి దీప, యాదమరి సింగిల్‌విండో ఛైర్పర్సన్ చిత్ర ఆధ్వర్యంలో టిసిజిఎస్‌-1694 రకం వేరుసెనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి దీప, సింగిల్‌విండో ఛైర్పర్సన్ చిత్రలు మాట్లాడుతూ భారత ప్రభుత్వం నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్‌-ఆయిల్ సీడ్స్ పథకంలో భాగంగా దేశీయ నూనెగింజల ఉత్పత్తిని పెంపొందించడం, వంటనూనెల దిగుమతులపై ఆధారపడటంను తగ్గించడం, రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా బ్లాక్ డెమాన్‌స్ట్రేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 20 హెక్టార్ల క్లస్టర్ విస్తీర్ణంలో వేరుసెనగ సాగు చేపట్టబడుతుందని, రైతులకు నాణ్యమైన విత్తనాలు, విత్తనశుద్ధి వంటి కీలక ఇన్‌పుట్లు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వంద మంది ఎస్సీ రైతులకు వంద బస్తాల వేరుసెనగ విత్తనాలను పంపిణీ చేశారు. విత్తనాలు పొందిన రైతులు వాటిని తమ స్వంత పొలాల్లో సాగు చేసి ఇతర అవసరాలకు వినియోగించకుండా పంటను విజయవంతంగా సాగు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో యాదమరి సింగిల్‌విండో ఛైర్పర్సన్ చిత్ర, రైతు సేవా కేంద్రం సిబ్బంది తులసీరామ్, చక్రవర్తి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహైస్కూల్‌కు నీటిశుద్ధియంత్రం వితరణ



కుప్పం, జులై 14 ప్రభాతవార్త

మండలంలోని కెడిపల్లి జడ్పీహైస్కూల్లో విద్యార్థుల సౌకర్యార్థం కుప్పం పట్టణ పాతపేటకు చెందిన పిఎంఆర్ కుటుంబసభ్యులు 35వేల విలువ చేసే నీటిశుద్ధి యంత్రాన్ని విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఎంఇఒ రాజారా ం, హెచ్‌ఎం హైమావతి మాట్లాడుతూ విద్యార్థులకు నీటిశుద్ధి యంత్రాన్ని అందించిన దాతలు పిఎంఆర్ కుటుంబీకులకు, సమన్వయం చేసిన కుప్పం లయన్స్‌క్లబ్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సలహాదారు మహేష్, ఛైర్మన్ పిజి సెల్వం, సభ్యులు జయరానాయుడు, శివకుమార్, మాజీ సర్పంచ్ మహేంద్ర, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## చవటపల్లి రోడ్డు నిర్మాణ పనులు తనిఖీ చేసిన కమీషనర్

చిత్తూరుహెల్త్, జులై 14 ప్రభాతవార్త:



చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని చవటపల్లి పరిసరాల్లో జరుగుతున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ తనిఖీ చేశారు. సంతపేట ముత్యాలమ్మ గుడి నుండి చవటపల్లి వరకు రూ.2.80 కోట్లతో సిమెంటు రోడ్డును నిర్మిస్తున్నారు. ఈ పనులను కమీషనర్ నరసింహప్రసాద్ మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి తనిఖీ చేసి నిర్దేశించిన ప్రమాణాల మేరకు పక్కాగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతకు పెద్దపీట వేయాలని కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. అలాగే పలు ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణాలను అధికారులతో కలిసి కమీషనర్ తనిఖీ చేశారు. రోడ్డు నిర్మాణ పనులను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు రోజు వారీ సమీక్ష చేపట్టాలని ఆదేశించారు. అనంతరం కమీషనర్ కట్టమంచి– సాంబయ్యకండ్రిగ బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ పనులను వేగంగా చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు.మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల భద్రతకు 'నమస్తే' కార్యక్రమం

చిత్తూరుహెల్త్, జులై 14 ప్రభాతవార్త:

పరిసరాల పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించే పారిశుధ్య కార్మికుల భద్రత కోసం నమస్తే(నేషనల్ మెకానైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టల్ లోకేష్ అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం నమస్తే డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పరిధిలోని వేజ్ సీకర్స్, రాగ్ సీకర్స్, పారిశుధ్య కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంహెచ్‌ఓ డాక్టర్ లోకేష్ మాట్లాడుతూ నమస్తే కార్యక్రమం ద్వారా పారిశుధ్య కార్మికుల వృత్తి భద్రత, ఆరోగ్య పరిరక్షణ, నైపుణ్య అభివృద్ధి, సంక్షేమం అందించడం కోసం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు పిపిఈ కిట్లు, ఆయుష్మాన్ కార్డులను ఎంహెచ్‌ఓ డాక్టర్ లోకేష్ అందజేశారు. అలాగే పనిచేసే ప్రదేశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్షణ కోసం వినియోగించాల్సిన పరికరాలపై ఆయన పారిశుధ్య కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోనమస్తేకో–ఆర్డినేటర్లుపార్వతి,దొరస్వామి,శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్‌లో నిలిచిన గౌరీ శంకర్ స్కూలు విద్యార్థి..

రైల్వే కోడూరు రూరల్, జులై 14 ప్రభాతవార్త



రైల్వే కోడూర్ పట్టణం లోని గౌరీ శంకర్ స్కూల్ నందు నాలుగవ తరగతి చదువుతున్న సుగవాసి చాద్విక్ అనే విద్యార్థి 2025 26 సంవత్స రంలో జరిగిన ఇంటర్నేష నల్ మ్యాథ్స్ ఒలంపి యాడ్ లో నిలిచినాడని గౌరీ శంకర్ స్కూల్ ప్రిన్సిపాల్ గోపీనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి పట్టుదలతో ఏకాగ్రతతో ఒలంపియాడ్ లో టాపర్గా నిలవడం స్కూలుకే గర్వకారణం అని వారు అన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం చాద్వికు ను ఘనంగా అభినందించారు.

## హెచ్‌ఎంఎం హైస్కూల్ పాఠశాల స్పెషల్ ఆఫీసర్‌గా ఇందిరా దేవి

రైల్వే కోడూరు రూరల్ జులై 14 (ప్రభాతవార్త)



రైల్వే కోడూర్ పట్టణంలోని హెచ్ఎం ఎంహై స్కూల్ స్పెషల్ ఆఫీసర్గా తిరుపతికి చెందిన జి.ఇందిరా దేవిని నియమించినట్లు ఆమె విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడ ఉన్న కరస్పాండెంట్లు జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసిన సందర్భంలో స్పెషల్ ఆఫీసరుగా తనను నియమించినట్లు ఆమె తెలిపారు. ముఖ్యంగా పాఠశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు బాధ్యతతో పనిచేయాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఎంఈఓ లు, హెచ్ ఎం ఎం హై స్కూల్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

– ఎఎంసిఛైర్మన్ జిఎం రాజు



గుడుపల్లె, జూలై 14 ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బెగ్గిలపల్లి పంచాయతీలో పొలం పిలుస్తోంది కార్యక్రమంను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో పంటల భీమాను ప్రభుత్వం ప్రకటించిందన్నారు. రైతులు వరి, రాగులు, కందులు, వేరుసెనగ, టమోటా పంటలకు భీమాలు చెల్లిస్తే ప్రభుత్వం పంటనష్టం భీమా చెల్లిస్తుందన్నారు. వరికి రైతులు భీమా ఎకరాకు 840లు చెల్లిస్తే ప్రభుత్వం రూ 42వేలు భీమా చెల్లిస్తుందన్నారు. ఆగస్టు 15లోగా రైతులు ప్రీమియం చెల్లించాలన్నారు. అలాగే రాగి పంటకు రూ 170ప్రీమియంను జూలై 31లోగా కడితే రూ17వేలు భీమా, క ందులుపంటలకు రూ400ప్రీమియంను జూలై 31లోగా కడితే 20వేల భీమా అందుతుందనా న్నరు. వేరుసెనగకు రూ 560ప్రీమియంను జూలై 15లోగా కడితే రూ 28వేలు, టమోటాకు రూ1500ప్రీమియం జూలై 15లోగా కడితే 30వేలు భీమా వస్తుందన్నారు.రుణం తీసుకోని రైతులు నిర్ణీత గడువులోగా తమ సమీప సిఎస్‌సి కేంద్రాలు లేదా భీమా కేంద్రాల ద్వారా నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఒ రాజ్యలక్ష్మి, ఎఎంసి డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండాలి

– ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం



కుప్పం, జూలై 14 ప్రభాతవార్త

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండేలా బిఎల్‌ఒలు, బిఎల్‌ఎలు చొరవ చూపాలని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. మంగళవారం ఆయన కుప్పంలోని సచివాలయం3,4లను సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమంను పరిశీలించారు. కేంద్ర ఎన్నికల కమీషన్ సర్ గడువును ఈనెల 24వరకు పొడిగించిన నేపథ్యంలో ఇంకా అర్హులు ఉంటే వారు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలన్నారు. 18 ఏళ్ల నిండిన యువతీయువకులు ఓటర్లుగా నమోదుచేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్న బిఎల్‌ఒలను అభినందించారు. కార్యక్రమంలో కమీషనర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్ సోమశేఖర్, కార్పొరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్, రెస్కో డైరెక్టర్ ఆర్ముగం, నేతలు ఆర్ఆర్‌రవి, సత్యేంద్రశేఖర్, హర్షధర్మతేజ, దేవా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఎన్ఎంయుఎ నూతన కార్యవర్గం ఎన్నిక

కుప్పం, జూలై 14 ప్రభాతవార్త



ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ కుప్పం డిపో నూతన కార్యవర్గాన్ని స్థానిక ఎన్జీఓ భవనంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు మోహన్ అధ్వర్యంలో జరగ్గా డిపో గౌరవాధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ సుధీర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు బాబు, శ్రీకర్‌రెడ్డి, జోనల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రహంతుల్లా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్, జిల్లా కార్యదర్శి ఉపేంద్ర, జిల్లా ప్రచార కార్యదర్శి చిట్టెమ్మ హాజరయ్యారు. కుప్పం డిపో ఛైర్మన్‌గా ప్రసాద్‌కుమార్, డిపో అధ్యక్షుడిగా జయపాల్, వర్కింగ్ అధ్యక్షుడిగా నవీన్, డిపో కార్యదర్శిగా మునెప్పలను ఎన్నుకున్నారు. అలాగే గ్యారేజ్ ఛైర్మన్‌గా రాజేష్‌కుమార్, గ్యారేజ్ అధ్యక్షుడిగా దిలీప్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జయశ ంకర్, కార్యదర్శిగా రహంతుల్లాను ఎన్నుకున్నారు.

## మంచినీరు.. రోడ్డు సమస్య పరిష్కారంకు చర్యలు



శాంతిపురం, జూలై 14 ప్రభాతవార్త

మండలంలోని ఎంకెపురం పంచాయతీ ముల్లూరు చెరువులో ఉన్న బోరు మోటారును మార్చడంతో పాటు కొత్తమోటారు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఎంపిడిఒ ఎపిఆర్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన ఎంకెపురం చెరువులోని ప్రభుత్వబోరును పరిశీలించారు. అలాగే సి.బండపల్లి గ్రామ సరిహద్దుల్లో సుమారు ముప్పై కుటుంబాలు మట్టి రోడ్డు ఏర్పాటు విషయంగా ఎంపిడిఒను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం ఉన్న రోడ్డు గుంతలమయంగా, ఇరుకుగా ఉండడంతో ఎంపిడిఒ రోడ్డును పరిశీలించి మట్టి రోడ్డు నిర్మాణంకు చర్యలు చేపడ్తామన్నారు. కార్యక్రమంలో పిడిఒలు నరేష్, చంద్ర, విఇఎహరికృష్ణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం.

## రెవెన్యూ సమస్యలు పరిష్కరించండి



రామకుప్పం, జూలై 14 ప్రభాతవార్త

మండలంలోని రైతులు రెవెన్యూ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కూటమి నేతలు తహసిల్దార్ కౌలేష్‌కు వినతి పత్రం అందజేశారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో నేతలు మాట్లాడుతూ రైతుల భూమి రికార్డులు, ముటేషన్లు, అడంగల్, 1 బి పట్టాలకు సంబంధిత అధికారులతో సంప్రదించిన ఫలితం లేకపోయిందన్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్ మునస్వామి, జిల్లా నేత నారాయణ చారి, మండల అధ్యక్ష ,మాజీ అధ్యక్షుడు వెంకటరమణ ఆనంద రెడ్డి,ఆంజనేయ రెడ్డి, కార్యదర్శి కామరాజు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడునరసింహులు,రామ్మూర్తి,గుర్రప్ప,జయశంకర్,మహమ్మద్ రఫీ, పెరుమాళ్ తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ విద్యాభివృద్ధికి ఎనలేని కృషి



రామకుప్పం, జూలై 14 ప్రభాతవార్త

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యాభివృద్ధికి అనేక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నారని టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ ఆనంద రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్య, మౌలిక వసతులు, తల్లికి వందనం పథకంతో కుటుంబం ఆర్థిక అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సులోచనగుర్రప్ప, కార్యదర్శి కామరాజు నాయక్, నేతలు సీతాపతి, రామ్మూర్తి, చిన్నికృష్ణ, విశ్వనాథ్, రఫీ, రామకృష్ణప్ప, నాగభూషణం, టీవీ రవి, బాలరాజు, సుబ్రి, ఆదిల్, గజేంద్ర, శ్రీరాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుంచి కనకదుర్గాదేవి వారాహి నవరాత్రి ఉత్సవాలు



పలమనేరు, జూలై 14, ప్రభాతవార్త:

పలమనేరు పాతపేటలో వెలసిన కనకదుర్గాదేవి ఆలయంలో వారాహి ఆషాడగుప్త నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 15 నుండి 23 వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నవరాత్రుల్లో మాత్రమే కనక దుర్గమ్మ వారిని ప్రతిరోజూ వారాహి రూపంలో అలంకరించి దర్శన భాగ్యం కల్పిస్తామన్నారు. ఈ నెల 15న ఆది వారాహిదేవి, 16న బృహద్వారాహి దేవి, 17న లక్ష్మీ వారాహిదేవి, 18న ధూమ్ర వారాహిదేవి, 19న మహాశ్వేత వారాహిదేవి, 20న లఘు వారాహిదేవి, 21న రక్త పంచమి వారాహిదేవి, 22న కిరాత వారాహిదేవి, 23న వజ్ర వారాహిదేవి అలంకారాలు ఉంటాయని తెలిపారు. ఈ పర్వదినాల్లో ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు అమ్మవారి దర్శనం ఉంటుందన్నారు. అలాగే మంగళ శుక్రవారాల్లో అభిషేకాలు, రాహుకాల పూజలు అమావాస్య దుర్గా హోమం, పౌర్ణమి లలితా సహస్ర నామ హోమం, పారాయణం, మహాచండీ గణపతి హోమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## అన్నక్యాంటీన్‌కు కుమారి తరుణిచే వస్తువులు అందజేత

కుప్పం, జూలై 14 ప్రభాతవార్త





బిసిఎన్ (గ్రూప్స్) ఛైర్మన్ డాక్టర్ బిసి నాగరాజ్ మనవరాలు, వైస్‌ఛైర్మన్ డాక్టర్ సునీల్‌రాజ్ కుమార్తె కుమారి తరుణి జన్మదినం సందర్భంగా కుప్పంలోని అన్న క్యాంటీన్‌కు వివిధ రకాల వస్తువులు తమ వంతుగా కుప్పం ఎడ్యుకేషన్ సొసైటీ అధ్వర్యంలో అందజశారు. ప్రజల సౌకర్యార్థం తాగునీటి డిస్పెన్సర్, భోజనం తట్టలు, స్పూన్లు, స్టెరిలైజర్‌తో కూడిన వాటర్ హీటింగ్ యూనిట్లను అందించారు. ఈసందర్భంగా డాక్టర్ బిసి నాగరాజ్ మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల్లో భాగసా వ్యమ్యం కావడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తన మనవరాలు కుమారి తరుణి జన్మదినంను సేవా కార్యక్రమాలతో చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. డాక్టర్ సునీల్ రాజ్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్‌లలో పరిశుభ్రత, ఆరోగ్యం, నాణ్యమైన సేవలకు అత్యంత ప్రాధాన్యం ఉంటుందని అందుకే పాత్రలను వేడినీటితో శుభ్రం చేసేందుకు హీటింగ్ యూనిట్లు అందించామన్నారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ కుమారి తరుణి ఆయురారోగ్యాలతో ఉన్నత విద్యాభివృద్ధితో సమాజ సేవా స్ఫూర్తితో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ పిఓ గంగాధరన్, అరుణ్‌కుమార్, పిఆర్వో ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి



కుప్పం, జూలై 14 ప్రభాతవార్త

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమంను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాజకీయ పక్షాలు సహకరించాలని తహశీల్దార్ రమేష్‌బాబు, తనూజ, సీతారాం, కౌలేష్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు కోరారు. మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో సర్ కార్యక్రమంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల కమీషన్ సర్ గడువును పది రోజుల పాటు పొడిగించిందన్నారు. ఈగడువులోగా వందశాతం ఓటర్లు తమ ఎన్యుమరేషన్ ఫారాలు బిఎల్‌ఒలకు అందజేసేలా రాజకీయ పక్షాలు చొరవ చూపాలన్నారు. సర్‌పై ప్రజల్లో ఉన్న అపోహాలు తొలగించి వారు పూర్తిస్థాయిలో ఈ కార్యక్రమంను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. అనంతరం రాజకీయ పక్షాల నేతలు అడిగిన సందేహాలకు సమాధానం ఇచ్చారు.ఉప తహశీల్దార్ ప్రకాష్‌బాబు, రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

## సమావేశాన్ని బహిష్కరించిన సంఘమిత్రలు

శాంతిపురం, జూలై 14 ప్రభాతవార్త

మండలంలో పనిచేస్తున్న 42 మంది సంఘమిత్రలు మంగళవారం జరిగిన సమావేశాన్ని బహిష్కరించి బయటకు వచ్చారు. ప్రభుత్వం, స్థానిక అధికారులు ఏ పనిచెప్పినా తాము చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలు రెండు మూడు నెలలకు ఇస్తే తమ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. కొందరికి రూ 8వేలు, మరికొందరికి రూ 10వేలు వేతనం వస్తుందని అది కూడా నెలనెలా సక్రమంగా ఇవ్వకుంటే వేతనాలపై ఆధారపడ్డ తమ పరిస్థితి ఏ ంటని వాపోయారు. విఓలో తమకు ప్రతినెలా గౌరవ వేతనాలు చెల్లించి తమకు వచ్చే గౌరవవేతనాలను విఓలో జమ చేయాలని కోరారు. ఈవిషయంగా ప్రభాతవార్త ఎపిఎం శ్రీనివాసులును ఫోన్‌లో వివరణ కోరగా సంఘమిత్రలు సమావేశం బయటకు వెళ్లిన మాట వాస్తవమేనన్నారు. అయితే తమకు రాతపూర్వకంగా సమస్యలు అందజేస్తే దాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# ప్రజా సుభిక్షం కోసం...సి.గొల్లపల్లిలో చండీయాగం



## -భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహణ - గ్రామాభివృద్ధికి సంకల్పం

**తిరుపతిరూరల్,జూలై 14 ప్రభాతవార్త:**
ప్రజల ఆయు:ఆరోగ్యాలు, పాడి పంటలు సమృద్ధి కోసం, గ్రామ సుభిక్షం కోసం తిరుపతిరూరల్ సి.గొల్లపల్లిలో చండీయాగాన్ని గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మంగళవారం శ్రీమూలస్థాన ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో ఉన్న సమావేశ మందిరములో గ్రామమంతా ఒకటిగా కలిసి నిర్వహించిన ఈచండీయాగం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఈ యాగ నిర్వహణతో దుష్టశక్తులు తొలగి, శాంతి, ఐశ్వరాలు, ఆరోగ్యం కలుగుతాయని విశ్వాసం. ముఖ్యంగా గ్రామస్థాయిలో సామూహికంగా నిర్వహించినప్పుడు సామరస్య భావం పెరిగి, సమాజంలో ఐక్యత బలపడుతుందని పండితులు పేర్కొన్నారు. వేద పండితులు వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించగా యాగశాలలో పవిత్ర అగ్ని జ్వాలాలు ఎగిసిపడుతూ భక్తులను ఆధ్యాత్మికంగా అలరించాయి. అమ్మవారి అనుగ్రహంతో గ్రామంలో సుఖశాంతులు నెలకొని, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా రావాలని గ్రామస్తులు సంకల్పించారు. ఈ సందర్భంగా తిరుపతిరూరల్ మండలాధ్యక్షుడు విడుదల మాధవరెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కోసం సామూహికంగా నిర్వహించిన ఈ మహాయాగం గ్రామానికి శుభ ఫలితాలను అందించాలని ఆకాంక్షించారు. యాగం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించగా, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విడుదల రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ విడుదల రవికుమార్‌రెడ్డి, మునికృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, చొక్కారెడ్డి మనోహర్‌రెడ్డి, రాజారెడ్డి, బ్రహ్మయ్యశర్మ, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వచ్చే శుక్రవారం గ్రామస్తులంతా కలిసి అమ్మవారికి పొంగళ్ల నైవేద్యం సమర్పించి, మొక్కులను చెల్లించుకోన్నుట్లు తెలిపారు.

## పెండింగ్ ఉన్న ఐదు డిఏలను విడుదల చేయాలి



**తిరుపతి కలెక్టరేట్, జూలై 14 ప్రభాతవార్త:**
తిరుపతి జిల్లా ఫ్యాప్టో ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కలెక్టరేట్ వద్ద పికెటింగ్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమము ఫ్యాప్టో చైర్మన్ ఎస్. సురేష్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి పరిశీలకుడుగా రాష్ట్ర ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ ఎస్. చిరంజీవి పాల్గొని ఆయన మాట్లాడుతూ 12వ పి.ఆర్.సి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ఆలస్యం అయ్యే పక్షంలో 30!! మధ్యంతరభృతి ప్రకటించాలని పెండింగ్ ఉన్న ఐదు డి ఏ ల ను వెంటనే విడుదల చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న 20 వేల కోట్ల ఆర్థిక బకాయిలను విడుదల చేయాలన్నారు. 2025లో బదిలీ కాబడి రిలీవ్ కాని వారిని వెంటనే రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పాల్గొని ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బి టి ఏ ట్రెజరర్ రఘునాథ చక్రవర్తి మాట్లాడుతూ జీవో నెంబర్ 342 అనుసరించి ఎస్సీ ఎస్టీ లకు నిబంధన లేకుండా స్టడీ లీవ్లను వినియోగించే విధంగా చూడాలి అని తెలిపారు.తదితర అనేక డిమాండ్లను ప్రస్తావించడం జరిగినది.కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్ సురేష్ నాయకులు మునికృష్ణమ నాయుడు, సుధాకర్, రవీంద్ర ,వెంకటముని, దండురామచంద్ర,మురళీకృష్ణ, ముత్యాల రెడ్డి, లక్ష్మయ్య, బిక్కా మురళి,జయచంద్ర,నరేంద్ర, వాసు,మధు సెక్రెటరీ జనరల్ దక్కిలి సిద్దయ్య ,ఆదినారాయణ రెడ్డి,అశోక్ కుమార్,రేణుకాదేవి,రమేష్ నాయక్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుచ్చి వాహనంపై "శ్రీ సీతారామలక్ష్మణులు"

**చంద్రగిరి, జూలై 14 ప్రభాతవార్త:**



శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారామలక్ష్మణ సమేత హనుమంతుడు తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ తిరుచ్చి వాహన సేవ వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, సూపరింటెండెంట్ ఎస్.హరికృష్ణ, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, ఓఎస్‌ఓ బైరెడ్డి హరిప్రసాద్, అర్చకులు మురళికృష్ణమాచార్యులు, విష్ణు, రాజేష్,జమేదర్ సుందర్వేల్, సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన



***చిట్వేలి, జూలై 14, ప్రభాతవార్త:***
జిల్లా ఎస్పీ మరియు రేణిగుంట డిఎస్పి ఆదేశాల మేరకు రైల్వే కోడూరు రూరల్ సిఐ శ్రీనివాసులు పర్యవేక్షణలో, మండల ఎస్సై వినోద్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మండల పరిధిలోని నాగవరం ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు సైబర్ మోసాలపై, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళల భద్రత మన అందరి బాధ్యత అని,గృహ హింస, లైంగిక వేధింపులు, బెదిరింపులకు గురైనప్పుడు చట్టాన్ని సంప్రదించాలన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో విద్యార్థులు, మహిళలు, జాగ్రత్త వహించాలని వ్యక్తిగత ఆర్థిక లావాదేవీల సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవాలని,మరెవరితో పంచుకోరాదన్నారు. సామాజిక మాధ్యమాలను బాధ్యతగా ఉపయోగించుకోవాలని అపరిచితులకు వ్యక్తిగత వివరాలను తెలపరాదన్నారు. యువత మత్తు పదార్థాల వైపు వెళ్లి తన జీవితాన్ని కుటుంబ ఆశయాన్ని ముగించరాదని హితవు పలికారు. ఎస్సై వినోద్ కుమార్ మాట్లాడుతూ నేర రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడంలో మనమంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ ఎమర్జెన్సీ సర్వీస్ 112,మహిళల హెల్ప్‌లైన్ 181 మరియు సైబర్ క్రైమ్ 1930 హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని వివరించారు.విద్యార్థులు మంచి నడవడి, క్రమశిక్షణ, పరస్పర గౌరవ భావాన్ని అలవర్చుకోవాలని, మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లు, మత్తు పదార్థాలు మరియు సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఖాజా మొహిద్దీన్ , వెలుగు ఏపీఎం చంద్రకళ , ఎం పి హెచ్ ఓ ధనలక్ష్మి మ్మ,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సురేఖారాణి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు మరియు అధిక సంఖ్య లో విద్యార్థులు పాల్గొన్నారు.

## పుత్తూరులో పరిశుభ్రత పనులను పరిశీలించిన టిడిపి అధ్యక్షుడు



**పుత్తూరు రూరల్, జూలై 14 ప్రభాతవార్త:**
పుత్తూరు మున్సిపాలిటీ 1వ వార్డులో పారిశుధ్య పరిస్థితులను చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పుత్తూరు మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావుతో కలసి డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగింపు పనులు, మురుగు కాలువల శుభ్రపరిచే కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించి, పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా షణ్ముగంరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మురుగు కాలువలు, రహదారులపై చెత్త పేరుకుపోకుండా నిరంతరం పారిశుధ్య చర్యలు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. అలాగే ప్రజలు కూడా అక్కడ వేయకుండా, డస్ట్‌బిన్‌లను వినియోగిస్తూ మున్సిపాలిటీతో సహకరించాలని కోరారు. ప్రభుత్వం స్వచ్ఛతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ యంత్రాంగం సమర్థవంతంగా పని చేయాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తూ స్థానిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేస్తోంది. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్, బొబ్బిలిరెడ్డి, గణేష్, అర్జున్‌రెడ్డి, మారిముత్తు, మదన్, కుప్పారెడ్డి, మురగారెడ్డి, మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూలై 30న చేపట్టే ధర్నా పోస్టర్ ఆవిష్కరించిన సీఐటీయూ నేతలు

**పుత్తూరు రూరల్, జూలై 14 ప్రభాతవార్త:**




కాంట్రాక్టు కార్మికులకు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు, అంగన్‌వాడీ, ఆశ మధ్యాహ్నం భోజన కార్మికులకు కనీస వేతనం 26 వేలకు పెంచాలని జూలై 30వ తేదీ జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టే ధర్నా పోస్టర్‌ని మంగళవారం పుత్తూరులో సీఐటీయూ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సుబ్రహ్మణ్యం,సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకటేష్‌లు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి ప్రభుత్వాలు కార్మికులకు జీతాలు పెంచకపోవడం అన్యాయమన్నారు. పెరిగిన ధరలతో కార్మికులు, చాలీచాలని జీతాలతో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం కార్మికులకు జీతాలు పెంచకుండా పాలకులు హామీలతో మోసం చేస్తున్నారని అన్నారు. కాంట్రాక్టు కార్మికులందరిని రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూలై 30వ తేదీ కనీస వేతనాలు పెంపు కోసం కాంట్రాక్టు కార్మికులందరిని రెగ్యులరైజ్ చేయాలని జరుగుతున్న ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నేతలు విజయ్, రమేష్, శరవణ, హరిబాబు, మునికుమారి, లలిత, కృష్ణవేణి, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం



**చంద్రగిరి, జూలై 14 ప్రభాతవార్త:**
స్థానిక టిటిడి అనుబంధ శ్రీ కోదండరామస్వామి వారి ఆలయంలో మంగళవారం పునర్వసు నక్షత్రంను పురస్కరించుకుని శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు శ్రీనివాస భట్టార్, రామాచార్యులు కన్నుల పండువగా జరిపించారు. చారిత్రాత్మక రాముల వారి ఆలయంలో స్వామివారికి ప్రతి నెల పునర్వసు నక్షత్రం రోజున కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా స్వామివారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి తోమాల అర్చనాధి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. ఉదయం 10 నుండి 11 గంటల మధ్యన స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ దినేష్‌కుమార్, ఓఎస్‌ఓలు బెల్లంకొండ ప్రసాద్, రామకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## పంచాయతీ కార్మికులకు సమాన వేతనాల కోసం 30న కలెక్టరేట్ ధర్నా



**తిరుపతిరూరల్, జూలై 14 ప్రభాతవార్త:**
పంచాయతీ కార్మికులకు మున్సిపల్ కార్మికులకు సమాన వేతనాలు చెల్లించాలని, నాలుగు నెలలుగా పెండింగ్‌లో వున్న జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న తిరుపతి కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు సిఐటియు నాయకులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం అవిలాల గ్రామ సచివాలయం వద్ద గోడపత్రికను ఆవిష్కరించి, ధర్నాను జయప్రదం చేయాలని పిలుపనిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలోని అనేక గ్రామ పంచాయతీల్లో కార్మికులకు నెలల తరబడి జీతాలు అందక కుటుంబ పోషణ కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వఉత్తర్వుల మేరకు ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా అమలు కావడం లేదని, ప్రమాదాల సమయంలో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయడంతో పాటు బకాయి జీతాలు చెల్లించాలని కార్మిక హక్కులను పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నారు పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఫ్లై ఓవర్ బ్రిడ్జి పట్టించుకోండి...!

### బ్రిడ్జిపై మొలిచిన మొక్కలు



**పుత్తూరు రూరల్, జూలై 14 ప్రభాతవార్త:**
పుత్తూరు పట్టణంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై మొలిచిన చిన్న చిన్న మొక్కలు ప్రస్తుతం పెద్ద చెట్లుగా పెరుగుతున్నాయి. బ్రిడ్జి నిర్మాణంలోని పగుళ్లు, సందుల్లో మొలిచిన ఈ మొక్కలను తొలగించకపోవడంతో అవి వేగంగా పెరిగి చెట్లుగా మారుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, బ్రిడ్జిపై మొక్కలు పెరగడం వల్ల వాటి వేర్లు కాంక్రీట్ నిర్మాణంలోకి చొచ్చుకుపోయి పగుళ్లు మరింత విస్తరించే ప్రమాదం ఉంది. దీంతో భవిష్యత్‌లో ఫ్లై ఓవర్ నిర్మాణ భద్రత దెబ్బతినే అవకాశం ఉందని ప్రయాణికులు, ద్విచక్రవాహన దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు వేలాది మంది ప్రయాణించే ఈ ఫ్లై ఓవర్‌పై పెరుగుతున్న మొక్కలను అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రమాదం జరిగాక స్పందించడం కంటే ముందస్తుగా చర్యలు తీసుకుని మొక్కలను తొలగించి బ్రిడ్జికి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని వారు కోరుతున్నారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఫ్లై ఓవర్‌ని పరిశీలించి మొక్కలను తొలగించడంతో పాటు అవసరమైన నిర్వహణ పనులు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ధర్మరాజుల స్వామి తిరుణాళ్ళలో బ్రాహ్మణ యువతకి అరుదైన గౌరవం

**పుత్తూరు రూరల్, జూలై 14 ప్రభాతవార్త:**
పుత్తూరు పట్టణంలో ప్రతి ఏటా వైభవంగా జరిగే శ్రీ ద్రౌపదీదేవి సమేత ధర్మరాజుల వారి తిరుణాళ్ళ ఉత్సవాల్లో తమ సంఘానికి కూడా ఒక రోజు ఉభయం లేదా పూజా కార్యక్రమం నిర్వహించుకునే అవకాశం కల్పించాలని శ్రీ గాయత్రీదేవి బ్రాహ్మణ యువత ఆలయ కమిటీకి అధికారికంగా విజ్ఞప్తి చేసింది. ఈ విషయమై సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములై ఏటా ఈ తిరుణాళ్ళను అత్యంత భక్తిశ్రద్ధలతో విజయవంతంచేస్తున్నారని కొనియాడారు. అదే స్ఫూర్తితో ఈ మహాత్కార్యంలో బ్రాహ్మణ సమాజం తరపున కూడా ఒక విశేష కార్యక్రమాన్ని జరిపించాలని సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు. ఇతర వర్గాలకు ఉభయదారులకు ఎలాంటి ఆటంకం కలగకుండా, అందరికి ఆమోదయోగ్యమైన ఏదైనా ఒక రోజున సారే సమర్పణ, అభిషేకం, వేద పారాయణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు తగిన సమయాన్ని కేటాయించాలని ఆలయ కమిటీని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రీదేవి బ్రాహ్మణ సేవా సమాఖ్య కార్యవర్గ సభ్యులు మద్దతు తెలిపారు. పుత్తూరు బ్రాహ్మణ బంధు వర్గ సభ్యులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ | केनरा बैंक | Canara Bank
Together we can

**తిరుపతి అలిపిరి బైపాస్‌రోడ్డు శాఖ**

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించు కుంటూ **కెనరా బ్యాంకు, తిరుపతి అలిపిరి బైపాస్‌రోడ్డు శాఖ, తిరుపతి వారి** యొక్క అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు నోటీసులో తెలిపిన మొత్తం రూ. **1,50,82,121.76/- (ఒక కోటి యాభై లక్షల ఎనభై రెండు వేల ఒక వంద ఇరవై ఒక్క రూపాయల డెబ్బై ఆరు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులను** సదరు నోటీసు అందుకున్న తేది నుంచి 60 రోజుల్లో తిరిగి చెల్లించవలసినదిగా రుణగ్రహీత **మెస్సర్స్ మహి ఇండస్ట్రీస్ ప్రొప్రయిటర్ శ్రీ పి.రెడ్డి మహేంద్ర** గారిని కోరుతూ **05.05.2026** వ తేదీ గల డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని నిబంధన 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని **10.07.2026 వ తేదీన** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత కు, హామీదారులకు, సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో ఏ వ్యవహారం జరుపరాదని, ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తితో ఏవేని వ్యవహారాలు జరుపదలిస్తే **కెనరా బ్యాంకు వారికి రూ. 1,50,82,121.76/- (ఒక కోటి యాభై లక్షల ఎనభై రెండు వేల ఒక వంద ఇరవై ఒక్క రూపాయల డెబ్బై ఆరు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొదలైనవి చెల్లించుటకు లోబడి ఆ విధంగా చేయవచ్చును.

సెక్షన్ 13(8) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు సమయం ఇవ్వడమైనదని రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

**స్థిరాస్తి వివరణ**

**దిగువ తెలిపిన భూమి మరియు భవనాలు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులు మరియు అనుబంధాలతో శ్రీ పి.రెడ్డి మహేంద్ర పేరున వున్నది.**
**షెడ్యూలు:-** తిరుపతి జిల్లా, మునుపటి చిత్తూరు జిల్లా, రేణిగుంట సబ్ జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, నెం.27, తిమ్మినాయుడుపాళెం గ్రామలెక్కదాఖలా సర్వేనెం.220/1బి, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ వార్డునెం.22, బ్లాక్ నెం.4, రెడ్డిగుంట రెసిడెన్షియల్ ఏరియా లోని స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 55అ. లేదా 16.775మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 57అ. లేదా 17.385మీ. వెరశి 3135 చ.అ. లేదా 348.33 చ.గ. లేదా 87.08 అంకణములు. హద్దులు: తూర్పు: చెన్ను అనురాధ స్థలం, పడమర: బ్యాంకు ఎంప్లాయీస్ కాలనీ, ఉత్తరం: 33అ. వెడల్పు గల రోడ్డు, దక్షిణం: ఓ.రాజారెడ్డి, ఓ.హరికుమార్ రెడ్డి, ఓ.రామచంద్రారెడ్డి స్థలం.

స్థలం : తిరుపతి
తేది : 10.07.2026

సం॥ అధీకృత అధికారి,
కెనరా బ్యాంక్

# పేదల చెంత "అమర హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం"



చంద్రగిరి, జూలై 14 ప్రభాతవార్త:

## ప్రజల స్పందనకు అమర వైద్య సిబ్బంది హర్షం

ప్రముఖ కార్పొరేట్ వైద్య స ంస్థ అమర హాస్పిటల్ పేదల చెంతకు చేరుకుని ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం పట్ల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. మండల పరిధిలోని పనపాకం పంచాయతీ, అరిగెలవారిపల్లిలో మంగళవారం అమర హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అమర హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ మేఘన (జనరల్ మెడిసిన్), డాక్టర్ బాలాజీ (ఆర్థోపెడిక్), హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుకు సహకరించిన దళవాయి మణి యాదవ్, పానేటి చెంగల్రాయులుకు, హాజరైన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నచిన్న వైద్య పరీక్షలకు పట్టణాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా తాము ఇక్కడ బిపి, షుగర్, ఈసిజి వంటి పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు తెలిపారు. తమ హాస్పిటల్ నందు ఆరోగ్య శ్రీ, హెల్త్ కార్డులతో వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం ఈ వైద్య శిబిరానికి హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. పంచాయతీలోని ప్రజలు పెద్దఎత్తున హాజరై ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు మందులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అరిగెల రామచంద్రయ్య, బొజ్జా వెంకటరత్నం, కసా గోపాల్, అమర హాస్పిటల్ సిబ్బంది హేమకుమార్, నరశింహ, లోకేష్, వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి : ఎమ్మెల్యే



సూళ్లూరుపేట, జూలై 14 ప్రభాతవార్త: నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్‌కు వినతి పత్రం అందజేశారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్‌లో ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజల సంక్షేమం, విద్య, ఆరోగ్యం భూసమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్‌కు పలు కీలక సమస్యల గూర్చి వివరించారు. అలాగే ఎమ్మెల్యే పలు అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. సూళ్లూరుపేట పట్టణంలో ప్రస్తుతం గమళ్ల వీధిలో ఉన్న అన్నా క్యాంటీన్‌ను ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని ఆర్ అండ్ బి శాఖకు చెందిన 10 అంకణాల స్థలానికి తరలించాలని కోరారు. ఈ ప్రదేశం విద్యార్థులు, కూలీలు, రోగులు, వృద్ధులు మరియు సాధారణ ప్రజలకు మరింత అందుబాటులో ఉంటుందని వివరించారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర సంక్షేమ హాస్టళ్లలో ప్రతి తరగతికి 10 అదనపు సీట్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే సూళ్లూరుపేట బీసీ బాలికల హాస్టల్‌లో ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థినులకు ఒక్కో తరగతికి 10 సీట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెళ్లకూరు మండలంలోని రోసనూరు గ్రామం (సర్వే నెం. 219)సుమారు 150 ఎకరాల భూమిని ఎన్నో సంవత్సరాలుగా సాగు చేస్తున్న 80 మంది గిరిజన కుటుంబాలకు డీకేటీ పట్టాలు మంజూరు చేసేలా రెవెన్యూ, అటవీ శాఖలతో సంయుక్తంగా భూ పరిశీలన నిర్వహించి ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని కోరారు. పెళ్ళకూరు మండలంలోని బంగారంపేట రెవెన్యూ గ్రామం వేణుంబాక గ్రామం (సర్వే నెం.02) 35 ఎకరాల అడవి పోరంబోకు భూమిని సాగు చేస్తున్న 35 పేద కుటుంబాలకు భూమి క్రమబద్ధీకరణ కల్పించేలా రెవెన్యూ, అటవీ శాఖలు సంయుక్తంగా పరిశీలించి అర్హులకు భూమి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ తదితరులు ఉన్నారు.

# వన్యప్రాణులను కాపాడాల్సిన...బాధ్యత అందరుపై ఉంది

**- ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ**



వెంకటగిరి, జూలై 14 ప్రభాతవార్త: వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. విశాఖపట్నంలోని కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్యప్రాణుల పరిరక్షణ కమిటీ సమావేశంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. వన్యప్రాణులను మాంసం చర్మం వంటి వాటికోసం కొందరు వేటాడిని చంపుతుంటారని ఆందోళన చెందారు. ప్రాణులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంతోపాటు అందరిపై ఉందన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, వన్యప్రాణుల సంరక్షణ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు హాజరై రాష్ట్రంలో వన్యప్రాణుల పరిరక్షణ, అటవీ సంపద అభివృద్ధి, జీవవైవిధ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి పలు కీలక అంశాలపై సమగ్రంగా చర్చించారు. సమావేశంలో ముఖ్యంగా రాష్ట్రంలోని అభయారణ్యాలు, జాతీయ ఉద్యానవనాలు, రక్షిత అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలు, మానవవన్యప్రాణుల ఘర్షణలను నివారించే మార్గాలు, అక్రమ వేట నియంత్రణ, అటవీ ప్రాంతాల్లో పర్యావరణ సమతుల్యతను కాపాడే చర్యలు, జీవవైవిధ్య పరిరక్షణతో పాటు ఎకో టూరిజం అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే అటవీ సంపద, వన్యప్రాణులు, జీవవైవిధ్యాన్ని సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు, అటవీ అభివృద్ధికి, వన్యప్రాణుల సంరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని, ప్రజల భాగస్వామ్యంతో మరింత సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సమావేశం అనంతరం కమిటీ సభ్యులు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వన్యప్రాణుల సంరక్షణ చర్యలను పరిశీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు.

# సత్వరం పిఆర్‌సి ఛైర్మన్ ఏర్పాటు

**- 30 శాతం మధ్యంతర భృతి ప్రకటనకు చర్యలు - కలెక్టరేట్ ఎదుట ఫ్యాప్టో ఆధ్వర్యంలో పికెటింగ్**

చిత్తూరు, జూలై 14 ప్రభాతవార్త: సత్వరం 12వ పిఆర్‌సి కమిటీ ఛైర్మన్‌ను నియమించడంతో పాటు పెరిగిన ధరలకు అనుగుణంగా 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని ఫ్యాప్టో నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రం చిత్తూరులో మంగళవారం ఉదయం 10 గంటలకు ఫ్యాప్టో ఆధ్వర్యంలో ప్రభుత్వ పివికెఎన్ డిగ్రీ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు ఫ్యాప్టో ఛైర్మన్ మణిగండన్, సెక్రటరీ జనరల్ మునీర్ అహ్మద్‌ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఫ్యాప్టో రాష్ట్ర పరిశీలకులు సరోత్తమరెడ్డి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం కలెక్టరేట్ ఎదుట జరిగిన పికెటింగ్‌లో ఫ్యాప్టో నాయకులు మాట్లాడుతూ పెండింగ్‌లో వున్న ఐదు కరవు భత్యం(డిఎ)లను విడుదల చేయాలని, 2022 నుండి ఉపాధ్యాయ, ఉద్యోగులకు చెల్లించాల్సిన సరెండర్ లీవు ఎన్‌క్యాష్‌మెంట్ చెల్లింపులు, ఉపాధ్యాయ కుటుంబాల్లో కారుణ్య నియామకాలు చేపట్టాలని, ఏకీకృత సర్వీసు రూల్స్ ఏర్పాటు చేసి పదోన్నతులు కల్పించాలని,, ఎంటిఎస్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానంను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. జిల్లా జెఏసి ఛైర్మన్ కెవి రాఘవులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల న్యాయమైన సమస్యల పరిష్కారానికి జాయింట్ యాక్షన్ కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. ఈ పికెటింగ్ అనంతరం ఫ్యాప్టో నాయకులు జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫ్యాప్టో నాయకులు జివి రమణ, గంటామోహన్‌లు, ఫ్యాప్టో కో-ఛైర్మన్ రామ్మూర్తి, అరుణ్‌కుమార్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎన్ఆర్ మదన్మోహన్‌రెడ్డి, చలపతిరావు, పిహెచ్ జగదీష్, స్టీరింగ్ కమిటీ సభ్యులు రెడ్డప్పనాయుడు, సురేష్, గిరియాదవ్,




ఇలియాస్ భాషా, ముక్తార్ అహ్మద్, సీనియర్ నాయకులు చెంగల్రాయ మందడి, చిట్టిబాబు, సోమశేఖర్‌నాయుడు, దీనావతి, యువరాజు, పురుషోత్తం, రెహానా బేగం, దేవరాజులు, ఎస్పీ భాషా, ఏకాంబరం, గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్స్‌లో అడ్మిషన్స్ నిలిపివేత

**-డివిజనల్ బీసీ సంక్షేమ అధికారిని జ్యోతి**

వెంకటగిరి, జూలై 14 ప్రభాతవార్త: పట్టణంలోని బంగారు పేట, దక్కిలిలోని బిసి బాలుర సంక్షేమ హాస్టల్స్ విద్యార్థుల తక్కువగా ఉన్నందున మూసి వేస్తున్నట్లు డివిజనల్ బీసీ సంక్షేమ శాఖ అధికారిని జ్యోతి తెలిపారు. ఈ హాస్టల్స్ లో విద్యార్థుల అడ్మిషన్స్ కూడా నిలిపేస్తున్నట్లు చెప్పారు. బంగారు పేట, దక్కిలి లలోని బీసీ హాస్టల్‌లో ఉన్న విద్యార్థులను జ్యోతిరావు పూలే పాఠశాలల్లో ఇక్కడ ఉన్న విద్యార్థులను చేర్పిస్తామని చెప్పారు.

## ఎన్టీఆర్ పై వస్తున్న పుకార్లను నమ్మవద్దు

**- ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కృష్ణ యాదవ్**




తిరుపతి హెల్త్, జూలై 14 ప్రభాతవార్త: గత నాలుగు రోజులుగా సోషల్ మీడియాలో, పత్రికలలో, వివిధ టీవీ ఛానల్‌లలో, ఎన్టీఆర్ పై వస్తున్న ఊహాగానాలను, పుకార్లను నమ్మవద్దని ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కృష్ణ యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను రాజకీయాలతో ముడిపెట్టి రా ఎన్టీఆర్ ఫ్యాన్స్ కొంతమంది చేస్తున్న రాజకీయ ఆరోపణలు మంచివి కావని, సేవా కార్యక్రమాలు చేస్తే తప్పు లేదన్నారు. ఇలాంటి ఊహాగానాలకి ఆరోపణలకి ఎన్టీఆర్‌కి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. ఎవరైతే సోషల్ మీడియాలో ఇలాంటి ఆరోపణలు చేశారో, వారే వివరణ ఇస్తారని చూసామని ఇవ్వకపోవడంతో మీడియా ముందుకు వచ్చి నిజాలను ప్రజలకు అభిమానులకు తెలియజేస్తున్నామని అన్నారు. ఎన్టీఆర్ గౌరవానికి భంగం కలిగే విధంగా, ఆయన బాధపడే విధంగా కొంతమంది సోషల్ మీడియాలో చేస్తున్న ఊహాగానాల న్యూస్‌ను అభిమానులు ప్రజలు ఎవరూ నమ్మవద్దని స్వయానా ఎన్టీఆర్ వివరణ ఇచ్చేనా కూడా, ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎందుకు వివరణ ఇవ్వలేదని అన్నారు. జూలై 18న జరిగే సమావేశాలకు మీటింగ్లకు ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కు ఎటువంటి సంబంధం లేదని అన్నారు. ఇలాంటి ఫేక్ ప్రచారాలు చేస్తున్న వ్యక్తుల పైన తిరుపతి ఎస్పీని కలిసి, వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా ఫిర్యాదు చేయనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మోనిష్ యాదవ్, కిరీటిరెడ్డి, హేమంత్, నాని, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా సకాలంలో ఎల్పీజీ సిలెండర్ల పంపిణీ

**- గ్యాస్ ఏజెన్సీల డీలర్లతో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్**



చిత్తూరు, జులై 14 ప్రభాతవార్త: జిల్లాలో ఎల్పీజీ సిలెండర్ల సరఫరాకు సంబంధించి పారదర్శకంగా, సకాలంలో పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ సమావేశభవనంలో మంగళవారం జెసి ఆదర్శ్ రాజేంద్రన్ జిల్లాలోని ఎల్పీజీ సిలెండర్ల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెసి మాట్లాడుతూ వినియోగదారులకు ఎల్పీజీ సిలెండర్లను సకాలంలో, పారదర్శకంగా అందేలా డీలర్లు చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రభుత్వ నిబంధనలను పక్కాగా పాటిస్తూ వినియోగదారుల నుండి వచ్చే ఫిర్యాదులను సత్వరం పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని సూచించారు. సిలెండర్ల సరఫరా, నిల్వలు, పంపిణీ విధానం, భద్రతా ప్రమాణాల అమలుపై సమీక్ష నిర్వహించిన జెసి సేవల నాణ్యతను మరింత మెరుగు పరచడంతో పాటు వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జ్ డిఎస్ఒ లక్ష్మీ, సంబంధిత శాఖల అధికారులు, జిల్లాలోని బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్, ఐఒసిఎల్ కంపెనీలకు సంబంధించిన 47 మంది ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీ డీలర్లు పాల్గొన్నారు.

## రెండు కేసుల్లో ఎంపీపీకి నోటీసులు



తిరుపతి రూరల్, జూలై 14 ప్రభాతవార్త: తిరుపతి రూరల్ మండల అధ్యక్షుడు విడుదల మాధవరెడ్డికి రెండు వేర్వేరు క్రిమినల్ కేసుల దర్యాప్తు నేపథ్యంలో పోలీసులు ఒకే రోజు నోటీసులు జారీ చేయడం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది. మంగళవారం తిరుపతి రూరల్ పోలీసులు భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023 సెక్షన్ 35(3) ప్రకారం ఈ నోటీసులను అందజేశారు. పోలీసుల వివరాల ప్రకారం, 2026 జనవరి 31న తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నెం.42/2026 కేసులో భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్లు 189(3), 191(2), 292, 126(2), 222, 125 రీడ్ విత్ 190 కింద దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో వాస్తవాలు, పరిస్థితులకు సంబంధించిన వివరాలు సేకరించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ మాధవరెడ్డికి నోటీసు జారీ చేశారు. అదేవిధంగా, 2019 ఫిబ్రవరి 7న నమోదైన క్రైమ్ నెం.68/2019 కేసులో ఐపీసీ సెక్షన్ 341 రీడ్ విత్ 34 కింద దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో సంబంధిత అంశాలపై వివరణ ఇవ్వాలని కోరుతూ మరో నోటీసును పోలీసులు జారీ చేశారు. ఈ రెండు నోటీసుల్లోనూ తిరుపతిలోని మూడవ అదనపు మొదటి తరగతి మేజిస్ట్రేట్ కోర్టు ఆదేశించిన తేదీ, సమయానికి తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టంగా సూచించారు. ఒకే రోజు రెండు కేసులకు సంబంధించి నోటీసులు జారీ కావడం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## పిఎం శ్రీ పథకంపై శిక్షణా కార్యక్రమం

**పులిచెర్ల, జూలై 14 ప్రభాతవార్త**




మండలం కల్లూరు జడ్పీహెచ్ఎస్ స్కూలు లో 6, 8, 9 తరగతి విద్యార్థులకు స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్, పిఎం శ్రీపథ కంపై శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వ హించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో నెల్లూరు జిల్లా వనరుల కేంద్రం అధికారి విష్ణు ప్రసన్న పిల్లలకు మృత్తికల ల్యాబ్ మట్టి నమూనాలు తీయడం, విశ్లేషించడం, మట్టి నమూనా పరీక్షల ప్రాముఖ్యత విద్యార్థులకు అవగాహన కల్పించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకంపై పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూలు హెచ్ఎం, సైన్స్ టీచర్లు, వీపీఏ, ఎంఏలు పాల్గొన్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## సూళ్లూరుపేటలో ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి

**- ఆర్డీఓ దేవేందర్ రెడ్డి**



సూళ్లూరుపేట, జూలై 14 ప్రభాతవార్త: నియోజకవర్గంలో నూరు శాతం పూర్తయినట్లు సూళ్లూరుపేట ఆర్డీఓ వి. దేవేందర్‌రెడ్డి మంగళవారం వెల్లడించారు. నియోజక వర్గంలోని 304 పోలింగ్ బూత్ లలోరెండు లక్షల 43 వేల 284మంది ఓటర్లు ఉండగా, బిఎల్ఓల ఆధ్వర్యంలో ఇంటింటా సర్వేను సమగ్రంగా నిర్వహించగా 2,13వేల 377 మంది ఓటర్లు ఉన్నట్లు నిర్ధారించామన్నారు. ఈ వివరాలను వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులకు సమావేశం నిర్వహించి వివరించడం జరిగిందని తెలిపారు. సర్వేలో 9860 మంది ఓటర్లు మరణించినట్లు, 853 మంది ఓటర్లు నమోదిత చిరునామాల్లో నివసించడం లేదని తెలిపారు. అలాగే 3364 మందికి రెండు ప్రాంతాల్లో ఓట్లు ఉన్నట్లు గుర్తించామని ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నెల 21వ తేదీ నుంచి నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో ముసాయిదా ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచనున్నట్లు ఆర్డీవో చెప్పారు. ఇలా ఉండగా ఓటు హక్కును ఇంకా నమోదు చేసుకుని వారు కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 11 గుర్తింపు కార్డులో ఏదో ఒక గుర్తింపు కార్డును సంబంధిత ఎన్నికల అధికారులకు చూపించి నిబంధనల ప్రకారం ఓటు హక్కును పొందవచ్చునని ఆయన చెప్పారు. ఎటువంటి అపోహాలకు తాగకుండా ప్రజలు స్వచ్ఛందంగా ఎస్ఆర్ ప్రక్రియకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. సెప్టెంబర్ 19వ తేదీన తుది ఎన్నికలఓటర్ల జాబితాను విడుదల చేయడం జరుగుతుందని ఆర్డీవో దేవేందర్ రెడ్డి తెలిపారు.

## ఎన్డీఏ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

**- తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురువం బాబు**



కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, పేపర్ల లీకేజీలు, రామ మందిరం స్కాములు తప్ప అభివృద్ధి శూన్యమని తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురువం బాబు అన్నారు. మంగళవారం ఆయన సూళ్లూరుపేటలో విలేకరులతో మాట్లాడారు. 2029 ఎన్నికలలో కేంద్రంలో ఇటు రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేసిన పనితీరు వల్ల ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ హై స్కూల్లు నిర్వీర్యం అయిపోయాయని తెలిపారు. విద్యా విధానంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం స్పష్టంగా కనబడుతుందని అధ్యక్షులు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సర్ ఓటర్ల డిజిటలైజేషన్ వల్ల ప్రజలలో తిరుగుబాటు మొదలవుతుందని తెలిపారు. సూళ్లూరుపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మావుదూరు వెంకటాచలపతి మాట్లాడుతూ 2029లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడం ఖాయమని కచ్చితంగా ఎర్రకోటపై జెండా ఎగరవేస్తారని తెలిపారు.

## పవన్ కళ్యాణ్ కోసం ... పూజలు నిర్వహించిన జనసేన నేతలు



వెంకటగిరి, జూలై 14 ప్రభాతవార్త: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని పోలేరమ్మ గుడిలో ఆ పార్టీ నాయకులు పూజలు నిర్వహించారు. భుజానికి శస్త్రచికిత్స చేయించుకుని ముంబైలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శక్తి పోలేరమ్మ తల్లి ఆలయం మరియు శ్రీ సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తోట కృష్ణయ్య, తిరుపాలు, రవీంద్ర, మహేష్, తులసిదాసు, మాలే హరిప్రసాద్, పవన్ తదితరులు పాల్గొన్నారు. కాగా జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జనవాణి కార్యక్రమంలో పలు సమస్యలపై వినతి పత్రాలు ప్రజలు అందించినట్లు సీనియర్ పార్టీ నేత తోట కృష్ణయ్య తెలిపారు. సమస్యలపై వచ్చిన వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్ శిరీష, మున్సిపల్ కమిషనర్ ఈపగా కిరణ్ కు అందించినట్లు ఆయన చెప్పారు. ప్రతి మంగళవారం జనవాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## ప్రత్యేక ఓటరు సవరణపై రాజకీయ పార్టీలతో సమీక్ష

**- అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం - తహసీల్దార్ శ్రీనివాసులు**



బాలాయపల్లి, జూలై 14 ప్రభాతవార్త: ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని బాలాయపల్లి తహసీల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. ఇంటింటి సర్వే ద్వారా అర్హులైన ప్రతి పౌరుడి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయడం, మరణించినవారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయినవారి పేర్లను నిబంధనల ప్రకారం తొలగించడం జరుగుతుందన్నారు. ఒకే వ్యక్తి పేర్లు ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదై ఉంటే వాటిని గుర్తించి తొలగించే చర్యలు కూడా చేపడుతున్నామని వివరించారు. ఎన్నికల సంఘం లక్ష్యం తప్పుల్లేని, విశ్వసనీయమైన ఓటరు జాబితాను సిద్ధం చేయడమేనని చెప్పారు. ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా సహకరించాలని సూచించారు. కాగా సర్ కార్యక్రమాన్ని ఈ నెల 24వ తేదీ వరకు పొడిగించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎండీవో నారాయణ, టిడిపి మండల అధ్యక్షుడు రాయి సత్యం నాయుడు, వైసిపి మండల కన్వీనర్ కార్తీక్ రెడ్డి, బీఎవ్వోలప, బిఎల్ ఏల్ ఏలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## లాడ్జిలపై ఆకస్మిక దాడులు

**-వ్యభిచార నిర్వహణపై పోలీసుల అదుపులో**

**10 మంది మహిళలు, ఇద్దరు విటులు**

చిత్తూరు, జూలై 14 ప్రభాతవార్త: జిల్లా కేంద్రం చిత్తూరులో మంగళవారం వన్ టౌన్ పోలీసులు లాడ్జిలపై నిర్వహించిన దాడుల్లో వ్యభిచార నిర్వహణ కు సంబంధించి 10 మంది మహిళలు, ఇద్దరు విటులు పట్టుబడ్డారు. చిత్తూరు డిఎస్పి వెంకట నారాయణ పర్యవేక్షణలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ చిన్న పెద్దయ్య ఆధ్వర్యంలో పోలీసులు లాడ్జిలపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో లాడ్జిల్లో వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించిన 10 మంది మహిళలు, ఇద్దరు విటులను పోలీసులు అదుపులో తీసుకున్నారు. సందర్భంగా ఇన్స్పెక్టర్ చిన్న పెద్దయ్య మాట్లాడుతూ లాడ్జిల్లో వ్యభిచార కార్యకలాపాలకు సహకారం అందించిన లాడ్జిల నిర్వహకులు, మేనేజర్లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చిత్తూరు లాడ్జిలో జరుగుతున్న వ్యభిచారానికి సంబంధించి ప్రధాన నిందితుడిగా చిత్తూరు నగరం కు చెందిన దినేష్ అనే వ్యక్తి ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించడం జరిగిందన్నారు. దినేష్ బెంగళూరు, కలకత్తా, చెన్నై, విజయవాడ, విశాఖపట్నం తదితర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున మహిళలను చిత్తూరుకు తీసుకువచ్చి వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు విచారణలో తెలిసిందన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు దినేష్ పరారీలో ఉన్నాడని అతని కోసం పోలీసులు గాలిస్తున్నారని తెలిపారు.

# ఎస్వీయూలో విఫలమైన వైద్య సేవలు

## వీసీకి ఏఐఎస్ఎఫ్ ఫిర్యాదు



తిరుపతి విద్య, జూలై 14 ప్రభాతవార్త

ఎస్వీయూ క్యాంపస్‌లో అత్యవసర వైద్య సేవలు పూర్తిగా దారితప్పాయని, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆంబులెన్స్ డ్రైవర్లపై తక్షణమే క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని అఖిల భారత విద్యార్థి సమైక్య డిమాండ్ చేసింది. వర్సిటీ హెల్త్ సెంటర్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చి, 24 గంటల పాటు వైద్య సేవలు అందించాలని కోరుతూ మంగళవారం ఏఐఎస్ఎఫ్ ప్రతినిధి బృందం వర్సిటీ ఉపకులపతి (వీసీ) ప్రొఫెసర్ తాతా నరసింగరావును కలిసి ఒక అధికారిక వినతిపత్రాన్ని సమర్పించింది. క్యాంపస్‌లో నెలకొన్న తాజా పరిస్థితులపై ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు చిన్న, వర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు రవి యాదవ్, వెంకటేష్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత శని, ఆదివారాల్లో రాత్రి వేళల్లో ఒక విద్యార్థిని తీవ్ర అనారోగ్యంతో స్పృహ తప్పి పడిపోయిన ఉదంతాన్ని వారు వీసీ దృష్టికి తీసుకెళ్లారు. ఆ సమయంలో తోటి విద్యార్థులు అత్యవసర సహాయం కోసం ఆంబులెన్స్ డ్రైవర్లను సంప్రదించగా, వారు అత్యంత బాధ్యతారాహిత్యంగా, నిరక్ష ్యంగా సమాధానమిచ్చారని నిరసన వ్యక్తం చేశారు. గతంలోనూ మూడుసార్లు ఇటువంటి ఘటనలే పునరావృతమయ్యాయని, అత్యవసర సమయాల్లో స్పందించని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు పట్టుబట్టారు. మరోవైపు వర్సిటీ హెల్త్ సెంటర్ నిర్వహణ సైతం అధ్వాన్నంగా తయారైందని ప్రతినిధి బృందం ధ్వజమెత్తింది. క్యాంపస్ విద్యార్థులకు కనీస వైద్యం అందడం లేదని, ఏ వ్యాధితో వెళ్లినా ఒకే రకమైన మందులు (టాబ్లెట్లు) ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. హెల్త్ సెంటర్‌లో నియామకమైన వైద్యుల వివరాలు గానీ, వారి అందుబాటు సమయాలు గానీ విద్యార్థులకు తెలియడం లేదని, నిరంతరం డాక్టర్ల గైర్హాజరు వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘం లేవనెత్తిన అంశాలపై ఉపకులపతి ప్రొఫెసర్ తాతా నరసింగరావు సానుకూలంగా స్పందించారు. క్యాంపస్ ఆంబులెన్స్ డ్రైవర్ల నిరక్ష ్యంపై, హెల్త్ సెంటర్ పనితీరుపై తక్షణమే అంతర్గత విచారణ జరపాలని వర్సిటీ అధికారులను ఆదేశించారు. విచారణ నివేదిక ఆధారంగా బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో ఏఐఎస్ఎఫ్ నాయకులు యువ ప్రసాద్, సిద్దు, నిహాంత్, దినేష్ తదితరులు ఉన్నారు.

## తిరుపతిలో ఈశా గ్రామోత్సవం-2026 పోస్టర్ ఆవిష్కరించిన శాప్ చైర్మన్

తిరుపతి క్రీడ, జూలై 14, ప్రభాతవార్త



తిరుపతిలోని శాప్ చైర్మన్ రవి నాయుడు కార్యాలయంలో ఈశా గ్రామోత్సవం సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, ఈశా గ్రామోత్సవం-2026 పోస్టర్‌ను రవి నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామోత్సవం నిర్వహణ, పోటీల వివరాలను ఆయనకు వివరించారు. అనంతరం రవి నాయుడు మాట్లాడుతూ గ్రామీణ భారతదేశంలో క్రీడా స్ఫూర్తి, ఐక్యత, ఆరోగ్యకరమైన పోటీ భావనను పెంపొందించేందుకు ఈశా గ్రామోత్సవం వంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు, యువత మరియు మహిళలను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈశా గ్రామోత్సవం-2026 దేశంలోని అతిపెద్ద గ్రామీణ క్రీడా ఉత్సవాలలో ఒకటిగా నిలుస్తోందని, 18వ సారి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో 10 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని 40,000కు పైగా గ్రామాల నుంచి 80,000 మందికి పైగా క్రీడాకారులు పాల్గొననున్నారని తెలిపారు. ఖేలో ఇండియా గుర్తింపు పొందిన ఈ టోర్నమెంట్‌లో 7,000కు పైగా జట్లు, సుమారు 15,000 మంది మహిళా క్రీడాకారులు పాల్గొంటారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. విజేత జట్లకు రూ.5 లక్షల వరకు నగదు బహుమతులు అందించనున్నారని, టోర్నమెంట్ వివిధ దశల్లో మొత్తం రూ.1 కోటి నగదు బహుమతులు ప్రదానం చేయనున్నారని తెలిపారు. ప్రతి జట్టులోని ఆటగాళ్లందరూ ఒకే గ్రామానికి చెందినవారై ఉండటం ఈశా గ్రామోత్సవం ప్రత్యేకత అని, ఇది ప్రొఫెషనల్ క్రీడాకారుల కోసం కాకుండా గ్రామీణ ప్రజల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే కార్యక్రమమని పేర్కొన్నారు. తిరుపతి జిల్లాలో జూలై 26న జిల్లా స్థాయి పోటీలు, ఆగస్టు 16న రాష్ట్ర స్థాయి పోటీలు ఎస్వీ క్యాంపస్ స్కూల్, బాలాజీ కాలనీ, తిరుపతిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్వీ యూనివర్సిటీ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, శాప్, యువజన సంక్షేమ శాఖల సహకారంతో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌కు ఇప్పటికే 40కు పైగా వాలీబాల్ జట్లు, 12కు పైగా త్రోబాల్ జట్లు నమోదు అయ్యాయని వెల్లడించారు. ఈశా గ్రామోత్సవం-2026లో అర్హులైన గ్రామీణ క్రీడాకారులు ఉచితంగా పాల్గొనవచ్చని, ఆసక్తి గల వారు వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రవి నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో సంకల్ప ఎండీ డా. సోమేశ్వర్, ప్రభుత్వ జెడ్పీహెచ్ఎస్ హిందీ పండిట్ ఆర్. మల్లీశ్వరి, ఈశా గ్రామోత్సవం తిరుపతి కోఆర్డినేటర్ సాయికృష్ణ సూర్యదేవర, గ్రామోత్సవ వాలంటీర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## సేవలో కులమతాలకు అతీతం.. సామాజికసేవే వారి అభిమతం..

– చాగణం లలితమ్మ భాస్కర్ రావు మెమోరియల్ ట్రస్ట్ పెళ్లకూరు
సామాజిక సేవా దృక్పథం నేటి తరానికి ఆదర్శం
– మసీదు ముత్తవల్లి ఎస్.ఏ. నయీమ్

వరదయ్యపాలెం, జూలై 14, ప్రభాతవార్త



మండలం, గోవర్ధనపురంలోని మాదీనా మసీదుకు వయసు మళ్లిన పెద్దవారు సేద తీరడానికి కూర్చోవడానికి బెంచీలు వితరణగా అందించిన చాగణం లలితమ్మ భాస్కర్ రావు మెమోరియల్ ట్రస్ట్ పెళ్లకూరు వారికి మసీదు ముత్తవల్లి ఎస్ఏ నయీమ్ కృతజ్ఞతలు తెలిపారు. తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాలోనీ పలు ప్రాంతాల్లో ప్రయాణికులు, ప్రజల సౌలభ్యం కోసం కులమతాలకు అతీతంగా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న చాగణం లలితమ్మ భాస్కర్ రావు మెమోరియల్ ట్రస్ట్ పెళ్లకూరు మేనేజింగ్ ట్రస్టీ చాగణం గౌరీశంకర్ గోవర్ధనపురం మసీదుకు బెంచీలను వితరణగా అందించి తమ సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. నిత్యం మసీదుకు వచ్చే వృద్ధుల కోసం కూర్చోవడానికి వీలుగా బెంచీలని అందించాలని మసీదు కమిటీ కోరిన వెంటనే స్పందించి బెంచీలను అందించి తమ సామాజిక సేవతో మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. భవిష్యత్‌లో సైతం మసీదుకు అవసరమైన వసతులను కల్పించేందుకు అన్నివిధాలా సహాయ సహకారాలు అందించేందుకు తాము ముందుంటామని ట్రస్టీ మేనేజర్ చాగణం గౌరీశంకర్ హామీ ఇచ్చారు. తమ సామాజిక విశాల దృక్పథంతో కులమతాలకు అతీతంగా మసీదుకు బెంచీలను వితరణగా అందించిన చాగణం లలితమ్మ భాస్కర్ రావు మెమోరియల్ ట్రస్ట్ పెళ్లకూరు వారికి గోవర్ధనపురం మసీదు గురువు హుస్సేన్ అలీబాయ్, జాఫర్, సిద్దిక్, రఫీ అల్లావుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడికి ఘన అభినందన



తిరుపతి విద్య జూలై 14 ప్రభాత వార్త

ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్సీపీ) ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నూతనంగా ఎంపికైన తిరుపతి నగరపాలక సంస్థ 13వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోటూరు ఆంజనేయులును పలువురు పార్టీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు నగరంలోని ఆయన నివాసంలో ఘనంగా పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన అధ్యక్షుడిని అభినందించిన వారిలో 13వ వార్డు వైఎస్సార్సీపీ అధ్యక్షుడు రాపూరి ప్రసాద్‌తో పాటు పార్టీ దళిత నాయకులు సుధాకర్, ప్రభు, అశోక్, తేజ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కోటూరు ఆంజనేయులు నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, దళితుల సమస్యల పరిష్కారానికి ఆయన నిరంతరం కృషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన పార్టీ అధిష్ఠానానికి, అభినందనలు తెలిపిన నాయకులకు కోటూరు ఆంజనేయులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## 16 నుంచి ఏపీ పాలిసెట్ తుది విడత కౌన్సిలింగ్

తిరుపతి విద్య జూలై 14 ప్రభాత వార్త

రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల భర్తీకి ఉన్నత విద్యాశాఖ పాలిసెట్ తుది విడత వెబ్ కౌన్సిలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 16 నుండి 18వ తేదీ వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ఫీజు చెల్లింపులు పూర్తి చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో వెరిఫికేషన్ కాని వారు లేదా మార్పులు ఉన్నవారు ఈ నెల 16 నుండి 19 వరకు హెల్ప్ లైన్ కేంద్రాలలో ధృవీకరణ పత్రాలను పరిశీలింపజేసుకోవాలి. రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 16 నుండి 20 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవడానికి, 21న ఆప్షన్లలో మార్పులు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. అభ్యర్థుల ర్యాంకుల ఆధారంగా ఈ నెల 24న సీట్ల కేటాయింపు ఫలితాలను విడుదల చేస్తారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 25 నుండి 29వ తేదీ లోపు సంబంధిత కళాశాలల్లో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. మొదటి విడతలో రిజిస్ట్రేషన్ చేసుకోని వారు ఈ విడతలో కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని, పూర్తి వివరాలకు వెబ్‌సైట్‌ను చూడాలని అధికారులు తెలిపారు.

## శ్రీశక్తి పీఠం వారిచే "వాడవాడలా వారాహి"



నరశింగాపురంలో వారాహి అమ్మవారికి కుంకుమార్చన

చంద్రగిరి, జూలై 14 ప్రభాతవార్త:

రామచంద్రాపురం మండల పరిధిలోని రాయల చెరువు కట్ట సమీపంలో వెలసియున్న శ్రీశక్తిపీఠం మంత్ర మహేశ్వరి శ్రీశక్తిపీఠాధీశ్వరి రమ్యానంద భారతి మహాస్వామి వారి ఆశీస్సులతో నరశింగాపురంలో "వాడ వాడలా వారాహి" కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. మాజీ ఎంఎల్ఏ రెడ్డివారి రాజశేఖర్ రెడ్డి వారి పర్యవేక్షణలో శ్రీశక్తి పీఠం నుండి విశేష అలంకరణలతో వారాహి అమ్మవారి ఉత్సవమూర్తిని తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, మహిళలు మంగళవాయిధ్యాలు, మేళతాళాలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో అమ్మవారికి విశేష పూజలతో కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు మాతాజీ ఆశీస్సులతో తీసుకువచ్చిన శ్రీ యంత్రాలను భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. అనంతరం పీఠం మేనేజర్ ప్రసాద్ మాట్లాడుతూ 15వ తేది నుండి 25 వరకు శ్రీశక్తి పీఠంలో వారాహి అమ్మవారి దేవి నవరాత్రి మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాదవరెడ్డి, లోకేష్ రెడ్డి, రాజేంద్రప్రసాద్ రెడ్డి (పెదబాబు), పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యం: శాప్ చైర్మన్




తిరుపతి విద్య జూలై 14 ప్రభాత వార్త

## తిరుపతిలో ఘనంగా ఆంధ్ర స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆవిష్కరణ

రాష్ట్రంలోని విద్యార్థులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా నూతనంగా ఏర్పాటైన ఆంధ్ర స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆవిష్కరణ మహోత్సవం మంగళవారం తిరుపతిలోని కచ్చాపి ఆడిటోరియంలో అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధికారిక లోగోను ముఖ్య అతిథులు ఆవిష్కరించగా, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడిగా హేమాద్రి యాదవ్ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి శాప్ చైర్మన్ రవి నాయుడు, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు మబ్బు దేవనారాయణ రెడ్డి, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహా యాదవ్, పులిగోరు మురళీకృష్ణా రెడ్డి, తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మురళీకృష్ణ, తిరుపతి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోపీచంద్, ఆర్‌సీఆర్ ఎంబీఏ కాలేజ్ కరెస్పాండెంట్ రవికుమార్ చౌదరి, టీడీపీ సీనియర్ నాయకులు దంపూర్ భాస్కర్ యాదవ్, శంకర్ యాదవ్, కృష్ణ యాదవ్, మన్యం శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యార్థులందరినీ ఏకం చేసే ఒక బలమైన వేదిక లోటును భర్తీ చేయడానికే ఆంధ్ర స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా, విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. యువతకు ఉపాధి కల్పన ధ్యేయంగా ప్రభుత్వం పరిశ్రమల స్థాపన, పెట్టుబడుల ఆకర్షణ, నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని గుర్తుచేశారు. రాజకీయాలకు అతీతంగా విద్యార్థుల సంక్షేమం కోసం పని చేస్తూ, సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి, అధికారులకు మధ్య ఏఎస్ఎఫ్ ఒక వారధిగా నిలవాలని ఆకాంక్షి ంచారు. రాష్ట్రంలోని ప్రతి కళాశాలలోనూ కమిటీలు వేసి విద్యార్థి హక్కుల కోసం పోరాడాలని సూచించారు. వ్యవస్థాపక అధ్యక్షుడు హేమాద్రి యాదవ్ మాట్లాడుతూ, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఫీజుల పెంపు, హాస్టల్ వసతులు, స్కాలర్‌షిప్‌లు, నిరుద్యోగ సమస్య, పోటీ పరీక్షల నిర్వహణ, క్యాంపస్ నియామకాలు, మౌలిక సదుపాయాల లేమి వంటి ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సానుకూల పరిష్కారం సాధించడమే తమ ప్రధాన లక్ష ్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి విశ్వవిద్యాలయం, డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఏఎస్ఎఫ్ కమిటీలను విస్తరిస్తామని వెల్లడించారు. ఈ విద్యార్థి ఉద్యమం పూర్తిగా రాజకీయాలకు అతీతంగా, కేవలం విద్యార్థుల సంక్షేమమే పరమావధిగా సాగుతుందని, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైతం నాణ్యమైన విద్య, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భారీగా సభ్యత్వ నమోదు చేపట్టి, విద్యార్థి హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గార్లపాటి శ్రీధర్, కరుణాకర్ సహా వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన విద్యార్థి నాయకులు, సంఘ ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## ఒకే అకాడమీ నుంచి 239 మంది అగ్నివీర్‌లు ఎంపిక:

ఎస్వీ డిఫెన్స్ అకాడమీ సరికొత్త రికార్డు




తిరుపతి విద్య జూలై 14 ప్రభాత వార్త

గుంటూరు ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ (ఏఆర్‌వో) తాజాగా విడుదల చేసిన అగ్నివీర్ నియామక ఫలితాల్లో స్థానిక ఎస్వీ డిఫెన్స్ అకాడమీ సరికొత్త రికార్డు సృష్టించింది. ఒకే విద్యాసంస్థకు చెందిన 239 మంది విద్యార్థులు ఒకేసారి అగ్నివీర్‌లుగా ఎంపికై ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్వీ డిఫెన్స్ అకాడమీ, బీఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ శేషారెడ్డి, సంస్థ డైరెక్టర్లు బి. శ్రీకర్ రెడ్డి, బి. సందీప్ రెడ్డి మాట్లాడుతూ.. ఒకే సంస్థ నుంచి ఇంతపెద్ద సంఖ్యలో అగ్నివీర్ నియామకాల్లో ఎంపిక కావడం సంస్థకు ఎనలేని గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం విద్యార్థుల కఠోర శ్రమతో పాటు వారిని నమ్మి అకాడమీకి పంపించిన తల్లిదండ్రులు, అధ్యాపకులు, పీటీ స్టాఫ్, డ్రిల్ ఇన్‌స్పెక్టర్లు, అడ్మిన్ సిబ్బంది అందరి సమిష్టి కృషి ఫలితమేనని వారు కొనియాడారు. గత 23 సంవత్సరాలుగా ఎస్వీ డిఫెన్స్ అకాడమీ ద్వారా సుమారు 7 వేల మంది యువతకు సైనిక రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించామని సంస్థ నిర్వాహకులు వివరించారు. ప్రతిరోజూ ఉదయం 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు క్రమశిక్షణతో కఠిన శిక్షణ ఇవ్వడం, విద్యార్థులు ఎండ, వాన, చలిని సైతం లెక్కచేయకుండా శ్రమించడం వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు. ముఖ్యంగా రైతు కుటుంబాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులే అత్యధికంగా ఈ ఉద్యోగాలు సాధించడం ఆనందాన్ని ఇస్తోందన్నారు. డిఫెన్స్ ఉద్యోగాలపై ఉన్న అపోహలను పక్కనపెట్టి, తమ పిల్లలను దేశ సేవ కోసం ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. త్వరలో విడుదలయ్యే ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ తదితర నియామక ఫలితాల్లో కూడా మరో 39 మంది విద్యార్థులు ఎంపికయ్యే అవకాశాలు ఉన్నాయని వారు వెల్లడించారు. సామాజిక బాధ్యతగా అనాథ విద్యార్థులకు ఉచిత వసతిగృహంతో పాటు ఉచిత శిక్షణ అందిస్తున్నామని, ప్రస్తుతం కూడా పలువురు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని తెలిపారు. అలాగే తమ అకాడమీలో చదవని బయటి యువతకు సైతం అవసరమైతే ఉచిత ఫిజికల్ ట్రైనింగ్, కెరీర్ మార్గదర్శకత్వం అందించేందుకు సంస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని శేషారెడ్డి, డైరెక్టర్లు శ్రీకర్ రెడ్డి, సందీప్ రెడ్డి ప్రకటించారు.

## మహిళల కోసం ప్రాజెక్ట్ ఆరోగ్య

తిరుపతి విద్య, జూలై 14 ప్రభాతవార్త

వేదాంత పవర్ మీనాక్షి ఎనర్జీ లిమిటెడ్ తన సీఎస్ఆర్ కార్యక్రమమైన ప్రాజెక్ట్ ఆరోగ్య కింద ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించింది. జయభారతి హాస్పిటల్ సహకారంతో జరిగిన ఈ శిబిరంలో వంద మందికి పైగా మహిళలకు ఉచితంగా స్త్రీరోగ సంప్రదింపులు, వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ సీఈఓ కె. బి. బిను రాఫెల్ ప్రారంభించారు. వేదాంత పవర్ సీఈఓ రాజిందర్ సింగ్ ఆహుజా మాట్లాడుతూ, సమాజ ఆరోగ్యాభివృద్ధి, మహిళల సంక్షేమానికి తాము నిరంతరం కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ వైద్య సేవల ప్రాప్యతను పెంచేందుకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కార్డుల నమోదును కూడా అకాడమీ ఆఫ్ గాంధియన్ స్టడీస్ భాగస్వామ్యంతో విజయవంతంగా చేపడుతున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## త్రిపురాంబిక కృషి అందరికీ స్ఫూర్తిదాయకం

డాక్టర్ తమ్మినేని వెంకటేశ్వరులు



తిరుపతి విద్య, జూలై 14 ప్రభాతవార్త

రాజమండ్రి సమీపంలోని నిడదవోలులో గల పచ్చిపులుసు వీరాజు, కానమ్మ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఇటీవల నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళల చెస్ ఛాంపియన్‌షిప్2026 పోటీల్లో తిరుపతికి చెందిన క్రీడాకారిణి ఒంటి త్రిపురాంబిక అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర చెస్ ఛాంపియన్‌గా నిలిచింది. స్థానిక గీతం పాఠశాలలో చదువుతున్న త్రిపురాంబిక ఈ పోటీల్లో మొత్తం 7 రౌండ్లకు గాను 6 పాయింట్లు సాధించి ప్రతిష్ఠాత్మక రాష్ట్ర మహిళల చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ ఘన విజయం గీతం విద్యాసంస్థలకే కాకుండా తిరుపతి నగరానికే ఎనలేని గౌరవం తీసుకువచ్చింది. త్రిపురాంబిక సాధించిన ఈ అసాధారణ విజయంపై గీతం విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ తమ్మినేని వెంకటేశ్వరులు, చైర్‌పర్సన్ పాలడుగు విజయ హర్షం వ్యక్తం చేస్తూ ఆ క్రీడాకారిణిని ప్రత్యేకంగా అభినందించారు. త్రిపురాంబికకు ఉన్న కృషి, పట్టుదల, అంకితభావం తోటి విద్యార్థులందరికీ ఎంతో స్ఫూర్తిదాయకమని వారు కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం కూడా విద్యార్థినిని అభినందిస్తూ.. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తద్వారా రాష్ట్రానికి, దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షి స్తూ తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## సాంప్రదాయం, ఆధునికతలతో బ్రిడ్జ్ కోర్స్



తిరుపతి విద్య జూలై 14 ప్రభాత వార్త

పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రథమ సంవత్సర విద్యార్థుల కోసం సాంప్రదాయ శాస్త్ర జ్ఞానాన్ని, ఆధునిక అంతర్జాతీయ విభాగాలతో అనుసంధానిస్తూ రూపొందించిన ఆరు రోజుల ప్రత్యేక బ్రిడ్జ్ కోర్స్ తిరుపతిలో ఘనంగా ప్రారంభమైంది. ఇటీవల కన్నుమూసిన వైస్ ఛాన్సలర్ ధర్మపత్నికి శ్రద్ధాంజలి ఘటిస్తూ ఈ కార్యక్రమాన్ని అత్యంత భావోద్వేగభరిత వాతావరణంలో ప్రారంభించారు. అనంతరం వేదప్రార్థన, జ్యోతి ప్రజ్వలనతో సాంప్రదాయబద్ధంగా వేడుకను ముందుకు తీసుకెళ్లారు. ఈ విద్యా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అకడమిక్ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ రజనీ కాంత్ శుక్లా, గౌరవ అతిథిగా ప్రొఫెసర్ చక్రవర్తి రంగనాథన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 30కి పైగా ప్రత్యేక సెషన్లలో పాల్గొంటున్న విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యా నైపుణ్యాన్ని సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తమ ప్రసంగాల ద్వారా ప్రేరేపించారు. కార్యక్రమ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సోమనాథ్ దాష్ ఈ ఆరు రోజుల కోర్సు యొక్క సమగ్ర ప్రణాళికను వివరించారు. ప్రతిరోజూ ఉదయం 9:00 గంటలకు ప్రారంభమయ్యే ఈ విద్యా ప్రణాళికలో.. మొదటి రోజు వేదవేదాంగాల సెషన్లతో విద్యాబోధన మొదలైందని తెలిపారు. వారాంతం నాటికి దర్శనాలు, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, సాహిత్యం, ప్రదర్శన కళలతో పాటు విద్య, హ్యుమానిటీస్, స్టెమ్ సబ్జెక్టులైన గణితం, కంప్యూటర్ సైన్స్ వంటి ఆధునిక రంగాల వైపు ఈ శిక్షణ సాగుతుందని వివరించారు. విద్యార్థులు తమ భవిష్యత్తు పరిశోధనలకు బలమైన పునాదిని నిర్మించుకోవడానికి ఈ కోర్సులో ఖచ్చితమైన హాజరును పాటించాలని నిర్వాహకులు కోరారు. చివరగా, ఈ కార్యక్రమ విజయవంతానికి సహకరించిన అధ్యాపకులు, పరిపాలనా విభాగాల సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుతూ వందన సమర్పణతో ప్రారంభోత్సవ వేడుక ముగిసింది.

# శ్రీకాళహస్తి డివిజన్

## ధర్మరాజుల స్వామి తిరునాళ్ళు...ఏర్పాట్లు పరిశీలించిన ఇఓ



ధర్మరాజుల స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లును పరిశీలిస్తున్న ఇఓ

శ్రీకాళహస్తి,జూలై 14 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఉత్సవాలు ఈ నెల 17న శుక్రవారం అంకురార్పణ, ధ్వజారోహణంతో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి ఇఓ బికె వెంకటేశులు ఏర్పాట్లును పరిశీలించారు. ఆలయ ఇఓగా బాధ్యతలు చేపట్టిన తరువాత బయటి ఉత్సవాలు ఇదే మొదటివి కావటంతో, ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులకు దర్శన ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ అధికారులతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు. ఇక్కడి ఉత్సవాలు పూర్తిగా బయటి భక్తులతో ముడిపడి ఉంది. చివరి నాలుగు రోజులు ఉత్సవాలకు వేలాది మంది చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలి వస్తారు. ఈ ఉత్సవాలను ఇక్కడ ధర్మరాజుల స్వామి తిరునాళ్ళుగా అభివర్ణిస్తారు. ఇక్కడి ఏర్పాట్లను ఇఓ స్వయంగా పరిశీలించారు.

**భక్తుల భద్రతకు ప్రాధాన్యత:**
ధర్మరాజుల స్వామి ఆలయం వద్ద శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న ఉత్సవాలకు సంబంధించి డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ఇఓకు వివరించారు. అనాది కాలం నుంచి ఇక్కడ నెల రోజుల పాటు భారత పఠనం నిర్వహించి చివరి 12రోజులు బ్రహ్మోత్సవాలుగా నిర్వహించటం ఆనవాయితిగా వస్తుందన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఈ ఆలయంలో శుక్రవారం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారన్నారు. ప్రతి రోజూ ఉదయం,సాయంత్రం సుమారు 5కిలో మీటర్ల గ్రామోత్సవం నిర్వహించటం ఆనవాయితి అని వివరించారు. ఈ సందర్భంగా ప్రతి ఏడాది వేలాది మంది అగ్నిగుండ ప్రవేశం చేస్తారని వివరించారు. గ్రామోత్సవంలో సమయ పాలనతో భక్తులు తిలకించే విధంగా ఏర్పాట్లు చేయాలని ఇఓ సిబ్బందికి వివరించారు.

**ఉత్సవాల ప్రదేశాలు పరిశీలన:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగే ఉత్సవాలు వాటి ప్రాధాన్యతను, నిర్వహించే ప్రదేశాలను ఇఓ పరిశీలించారు. ఇక్కడ నిర్వహిస్తున్న ఏర్పాట్లను ఇంజనీరింగ్ అధికారులు ఇఓకు వివరించారు. ఆలయం గర్భాలయం ఎదురుగా ధ్వజస్థంభం అక్కడ ధ్వజారోహణం తరువాత పాండవుల దర్శనం, ఆలయం ఈశాన్యమూల హోమగుండం, తరువాత అగ్నిగుండ వేదిక, పక్కనే పొంగళ్ళు నిర్వహించు కొనుటకు ఏర్పాట్లు, అలాగే దుర్యోధన దుశ్శాసన వధ, అగ్నిగుండ ప్రవేశం జరిపే ప్రదేశం క్యూలైన్లు, అర్జున తపస్సు మైదానం అక్కడ ఏర్పాట్లు ప్రణాళికలను చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య ఇఓ కు వివరించారు. వేలాది మంది హాజరయ్యే సమయంలో భక్తుల భద్రత గురించిఇఓ వాకబు చేసారు. ఈ కార్యక్రమాల్లో ఇఓ బికె వెంకటేశులుతో పాటు డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఇఇ శ్రీనివాసులు రాజు, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఓ హేమామాలిని, చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య తదితరులున్నారు.

## అమ్మపాలెం రోడ్డుపై...రెండు మోటార్ సైకిళ్లు ఢీ



శ్రీకాళహస్తిరూరల్,జూలై 14 ప్రభాతవార్త: మండలంలోని అమ్మపాళెం గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురుయువకులు గాయపడి ఆసుపత్రి పాలయ్యారు. వారిలో పెద్ద గొట్టడకు చెందిన బాలకృష్ణ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం అందింది. మంగళవారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించి సిఐ ఇబ్రహీం అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉంది. విజయనగరం జిల్లా పెద్దగొట్టెడ, చిన్నగొట్టెడకు చెందిన అప్పల నాయుడు (40) బాలకృష్ణ(40)లు తమ వ్యసనాన్ని రూపుమాపుకొనుటకు ఏర్పేడు మండలం మూలకండ్రిగ గ్రామానికి వెళుతున్నారు. తమ మోటార్ సైకిల్‌పై వెళుతున్నారు. మూలకండ్రిగ గ్రామంలో త్రాగుడు వ్యసనం రూపు మాపటానికి వెళుతున్నారు. వీరిద్దరు శ్రీకాళహస్తి పట్టణం సమీపంలోని శుకబ్రహ్మాశ్రమం వద్ద నివాసముంటూ పొట్టుమిల్లులో పని చేస్తున్నారు. శ్రీకాళహస్తి మండలం మేలచ్చూరు గ్రామానికి చెందిన హరి (37), మునికృష్ణ (35)లు మూలకండ్రిగ గ్రామానికి వెళ్లి అక్కడ తాగుడు వ్యసనాన్ని రూపుమాపుకొనుటకు అమ్మవారి దారం కట్టుకొని వస్తున్నారు. ఇరువురు తమ మోటార్ సైకిళ్ళపై అతివేగంగా వస్తుండగా రెండు మూడు సైకిళ్ళు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో నలుగురు తీవ్రగా గాయపడ్డారు. వీరిని అత్యవసరంగా 108 వాహనంలో వైద్యచికిత్స నిమిత్తం మొదట శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స జరిపి పరిస్థితి ఆందోళన కరంగా ఉండటంతో తిరుపతికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాల కృష్ణ మృతి చెందినట్లు సమాచారం అందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శివయ్య సేవలో ఎపి టెక్నాలజీ చైర్మెన్



శ్రీకాళహస్తి,జూలై 14 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ చైర్మెన్ మానవ మోహన్ కృష్ణ కుటుంబ సభ్యులతో పూజలు జరిపించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ప్రోటోకాల్ ఎఇఓ లోకేష్ బాబు,ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. ఏర్పాట్లును ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, ఇన్స్‌పెక్టర్ వెంకటస్వామి,ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు.

## ఆదర్శ ఉద్యోగులకు అభినందన



తొట్టంబేడు,జూలై 14 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి ఎపిఎస్ ఆర్‌టిసి డిపోలో అత్యుత్తమ సేవందించిన డ్రైవర్లు, కండక్టర్లును మంగళవారం డిపో ఆవరణలో మేనేజర్ రేవతి పర్యవేక్షణలో అభినందన సభను ఏర్పాటు చేసారు. ఈ నేపథ్యంలో డ్రైవర్లు ఎన్.శంకర్‌లాల్ (కర్నూల్ సర్వీస్) ఎన్ శ్రీరాములు తిరుమల సర్వీసు ఎన్ అంకులయ్య మెట్రో సర్వీసులు అత్యధిక ఇపికేలు సాధించి అవార్డులందుకున్నారు. అలాగే కండక్టర్లు టియస్ వాసులు, పిఎం రాజా, వై గురవయ్య, కండక్టర్లు హై ఇపికెలు సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రేవతి మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో 1977లో అతి పెద్ద ఆర్‌టిసి బస్టాండును నిర్మించినట్లు వివరించారు. ఏర్పాటు చేసినప్పటి నుంచి ఎందరో ఉద్యోగుల కృషి ఫలితంగా రాష్ట్రంలోనే అత్యూత్తమ డిపోగా ఎన్నో అవార్డు లందుకుందన్నారు. అంతేకాక ఇక్కడ పని చేసిన సీనియర్లు డిపో అభివృద్ధికి చేసిన కృషిని ఆమె వివరించారు. నేడు పలువురు కండక్టర్లు,డ్రైవర్లు సాధించిన ఇపికేలతో డిపో గుర్తింపు పొందిందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంఎఫ్ ఏ.చక్రవర్తి, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## మహాయజ్ఞంలా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### -ఉదయం 11గంటలకు సర్వదర్శనం మొదలు





తిరుమల,జులై 14ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం పురస్కరించుకుని మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధి చేశారు. ఉదయం 6గంటల నుండి 11గంటల వరకు సాగిన ఈ మహాయజ్ఞంలో టిటిడి ఈఓ ముద్దాడ రవిచంద్ర ,అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, జెఈఓ డాక్టర్ ఏ.శరత్, సివిఎస్ఓ మురళీకృష్ణ, డిప్యూటీ ఈఓలోకనాథం, బోర్డు సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు, ఉద్యోగులు పాల్గొని ఆలయంలోపల బంగారువాకిలి నుండి ఉప ఆలయాలు, మహాద్వారం వరకు నీటితో శుభ్రంగా కడిగారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం,గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పరిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేశారు. ఉదయం 11గంటలకు సర్వదర్శనం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈసందర్భంగా ఆలయంలో జరగాల్సిన అష్టదళపాదపద్మారాధన సేవ రద్దయ్యింది.

## విరాళ పథకానికి రూ.లక్ష సమర్పణ



శ్రీకాళహస్తి,జూలై 14 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న వివిధ పథకాలకు భక్తుల నుంచి విశేషస్పందన వస్తుంది. శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరికి చెందిన నాగోలు భాస్కర్, శశిరేఖలు నాగోలు హిమచలపతిరెడ్డి, ఆదికేశవరెడ్డిల పేరుతో అక్టోబర్ 31న స్వామి అమ్మవార్ల సేవలకు చెల్లించారు. ఈ మొత్తాన్ని ఆలయ ఇఓ బికె వెంకటేశు,డెప్యూటి ఇఓకృష్ణారెడ్డిల ద్వారా ఆలయానికి అందించారు. వారికి ఆలయ మర్యాదలతో ప్రత్యేక ఆశీర్వచనాలతో పాటు స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందించారు.

## అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



శ్రీకాళహస్తి,జూలై 14 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలోని 16కాళ్ళ మండపం వద్ద వెలసిన ఆంజనేయ స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పట్టణంలోని దిగువ సన్నిధివీధిలోనూ ఆంజనేయ స్వామి ఆలయాలు వెలసినాయి. అక్కడ ప్రతి మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఆలయం లోని 16కాళ్ళ మండపంలో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో అర్చకుడు తులసీ సారథ్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. తరువాత స్వామి వారికి ఆలయ ఇఓ బికె వెంకటేశు సంకల్పంతో హారతులిచ్చారు. ఈ సందర్భంగా అభిషేకాల అనంతరం ప్రత్యేక అలంకారాల జరిపారు.

## రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు

శ్రీకాళహస్తి,జూలై 14 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం అమావాస్య సందర్భంగా భక్తులు కిట కిట లాడారు. ఓ వైపు భక్తులు మరో వైపు అతిధుల తాకిడితో కళ కళ లాడింది. సోమవారం రాత్రి నుంచే అమావాస్య దర్శనానికి వచ్చిన భక్తులతో ఆలయం కిట కిట లాడింది. అయితే మంగళవారం సాధారణ భక్తులతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకున్న భక్తుల సంఖ్య అధికంగా ఉంది. ఆలయాధికారులుఅ ందించిన సమాచారం మేరకు రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్న వారు 7618మంది ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందులో రూ.500లు చెల్లించి పూజలు చేయించుకున్న వారు4107 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. ఇక ప్రవేశ టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు 3482 మంది మాత్రమే ఉన్నారు. మంగళవారం మధ్యాహ్నం నుంచి రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకునే వారు అధికంగా ఉన్నారు.

## గోపాలకృష్ణాపురంలో మంచినీటికి కట కట



తొట్టంబేడు,జూలై 14 ప్రభాతవార్త: రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షుడు డెప్యూటి ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో జనసైనికులు క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలపై స్పందిస్తున్నారు. అక్కడ సమస్యను గుర్తించి అధికారులతో చర్చిస్తున్నారు. పరిష్కారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చెరుకుల పాడు గ్రామం ఉదమల పాడు పంచాయతీలో ఉంది. ఇక్కడ వారం రోజులుగా ప్రజలు దాహార్తితో తల్లడిల్లుతున్నట్లు జనసేన నాయకుల దృష్టికి వచ్చింది. వారు వెంటనే గ్రామానికి వెళ్ళారు. వారం రోజులుగా మంచినీటి సమస్య చోటు చేసుకుంది. దీనికి కారణం ఏమిటంటే ప్రధాన బోర్‌వెల్ మోటార్ సాంకేతిక లోపం కారణంగా పని చేయకపోవటంతో, గ్రామమంతా ఒకే చేతి బోర్‌పై ఆధారపడాల్సి వచ్చింది. కూలి చేసుకునే మహిళలు మంచినీటి కోసం గంటల తరబడి నిరీక్షించాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గ్రామంలో 120కుటుంబాలు 400 జనాభా కల్గి ఉన్నారు. గ్రామానికి చెందిన సుబ్రమణ్యంతో దండినరేంద్ర చర్చించారు. వారం లోపల సమస్య పరిష్కరిస్తామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు.

## ఏర్పేడు రైల్వేగేట్ కష్టాలు...కేంద్ర ప్రభుత్వం దృష్టికి



ఏర్పేడు,జూలై 14 ప్రభాతవార్త: తిరుపతి పార్లమెంటు పరిధిలోని గ్రామాల్లో సమస్యల గురించి పార్లమెంట్ సభ్యులు మద్దెల గురుమూర్తి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తెస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏర్పేడు-వెంకటగిరి రోడ్డు మార్గంలోని ఏర్పేడు పొలిమేరల్లో రైల్వే లెవెల్ క్రాసింగ్ గేట్ అవరోధంగా మారింది. ఈ సమస్య గత కొన్ని సంవత్సరాలుగా వాహన దారులు ఎదుర్కొంటున్నారు. గంటల కొద్ది నిరీక్షిస్తున్నారు. ఈ సమస్యను కేంద్ర రైల్వే శాఖ దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో కేంద్ర రైల్వేశాఖ, జాతీయ రహదారులశాఖ అధికారులతో పలుమార్లు సమీక్షలు జరిపారు. రైల్వే ఓవర్ బ్రిడ్జికి పనులుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన పనుల నిర్వహణలో ఉదాసీనత కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం,పై సమీక్షించారు. దాంతో పనులు వేగవంతమయ్యాయి. పనులు పూర్తి అయ్యింది. జాతీయ రహదారి 565పై గంటల తరబడి రైల్వే గేట్‌వ ద్ద నిరీక్షించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఈ మార్గంలోని గేట్ వల్ల అంబులెన్సులు, అత్యవసర సేవల వాహనాలు అంతరాయం లేకుండా ప్రయాణించే అవకాశాన్ని కల్పించిన ఎంపి మద్దెల గురుమూర్తిని పలువురు ప్రశంసిస్తున్నారు. ఇక్కడ వంతెన దాటితేనే ఐఐటి,ఐసర్ విద్యార్థులు,ఉద్యోగులకు సదుపాయం.కల్గింది.

## ఎండలు బాబోయ్ ఎండలు

### -తల్లడిల్లుతున్న జనం, కరుణించని ప్రకృతి

శ్రీకాళహస్తి,జూలై 14 ప్రభాతవార్త: వేసవి కాలంలో కూడా లేని విధంగా నేడు ఎండలు ప్రజల్ని దడపుట్టిస్తున్నాయ్. కత్తిరి కార్తెలో కూడా లేని విధంగా నేడు ఎండలు ఇబ్బంది కల్గిస్తున్నాయి. ఆకాశంలో మేఘాలు తప్ప చినుకు రాలటం లేదు. దాంతో వేసవి తాపం పెరుగుతుంది. సాధారణంగా జూన్ 3వ వారం నుంచి ఎండలు తగ్గి వాతావరణంలో చల్లదనం చోటు చేసుకునేది, అయితే ఈ ఏడాది ఎందుకో జూలై మాసం 15రోజులు దాటుతున్నా ఎండల ప్రతాపం తగ్గటం లేదు. కరుణించని ప్రకృతితో ప్రజలు తల్లడిల్లుతున్నారు. పగలు రేయి ఏసిలు పని చేస్తున్న చల్లదనం రావటం లేదని వాపోతున్నారు. వాతావరణంలో తేమ లేకపోవటంతో ఎండ వేడి భయభ్రాంతుల్ని చేస్తుంది. సాధారణంగా పట్టణాల్లో వేడి అధికంగా ఉంటుంది. కారణం ఎక్కడా చెట్టు ఆనవాలు ఉండదు. ఇక వీధి వీధికి ప్రభుత్వం రెండు అడుగుల మందంతో సిమెంటు రోడ్లు వేసారు. దాంతో వర్షా కాలం పడిన చినుకులు భూమిలో ఇంకటం లేదు. సముద్రం పాలౌతుంది. దాంతో ఎండ వేడి రోడ్డు సెగలతో జనం సతమత మౌతున్నారు. ఇక సాయంత్రం ఏడుగంటలు అయినా 'సూర్యభగవానుని' ప్రతాపం తగ్గటం లేదు. వాతావరణంలో గతంలో లేని విధంగా సెగలు చోటు చేసుకుంటున్నాయి. వాతావరణంలో అనూహ్యమైన మార్పులతో జనం సతమత మౌతుండగా సరికొత్త రోగాలకు నిలయంగా మారింది. ముఖ్యంగా జలుబులతో జనం తట్టుకోలేక పోతున్నారు. ఈ సమస్యలతో డాక్టర్ల వద్దకు వెళితే అన్ని రకాల టెస్టులతో రూ.వేలు జేబులకు చిల్లి వేస్తున్నారు. వాటి ఆదారంగా జలుబుకు నాలుగైదు రకాల మందులు,సిరప్‌లు రాస్తున్నారు. ఈ ఎండలు ఎప్పుడు తగ్గుతాయో? ఏమో అని నొచ్చుకుంటున్నారు.

## నత్తనడకన పనులు... ప్రజలకు తిప్పలు



శ్రీకాళహస్తి,జూలై 14 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో అభవృద్ధి పనులు నత్తనడకన నడుస్తున్నాయని పనుల్లో పర్యవేక్షణ కొరవడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జనసేన నాయకుడు దండి నరేంద్ర మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఎంవి కృష్ణారెడ్డి దృష్టికి తెచ్చారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌ను కలసి దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు,మున్సిపల్ సేవలు, నగరాభివృద్ధిపై నిర్మాణాత్మక సమీక్ష జరిగింది. నరేంద్రతోపాటు జనసేన నాయకులు నవీన్,చంద్ర, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రమణ్యం స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు



శ్రీకాళహస్తి,జూలై 14 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో సుబ్రమణ్యం స్వామి ఆలయాలు మంగళవారం అమావాస్య సందర్భంగా కిట కిట లాడాయి. మంగళవారం సుబ్రమణ్యం స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఆలయంలోని రంగుల గోపురం వద్ద ఉన్న సుబ్రమణ్యం స్వామి, అలాగే మూకతీర్థం ఎదురుగా వెలసిన చెంగల్వరాయ స్వామి ఆలయం, కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి, తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం వద్ద విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు. షణ్ముఖ స్వామి వందలాది లీటర్ల పాలతో స్వామి వారికి అభిషేకించారు. మధ్యాహ్నం రాత్రి ప్రత్యేక అలంకారాలు జరిపారు. భక్తులకు ప్రసాదంగా పంపిణి

## కాపునాయకునికి సంతాపం



శ్రీకాళహస్తి,జూలై 14 ప్రభాతవార్త: కాపు నాయకుడు ముద్రగడ పద్మనాభం మృతికి మంగళవారం రాత్రి శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సంతాపం తెలిపారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ కాపునేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మ నాభం ఆకస్మిక మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఎంఎల్‌ఏగా ఎంపిగా,మంత్రిగా ముద్రగడ ఎన్నోసేవ లందించారన్నారు. కాపు ఉద్యమనేతగా కాపులకు రిజర్వేషన్లు కావాలని చెప్పి రాష్ట్రం మొత్తం పోరాటాలు సాగించిన నేత అన్నారు. ఈ పోరాటంలో ముద్రగడ శ్రీకాళహస్తికి రావటం సరస్వతి ఆడిటోరియంలో నిర్వహించిన పోరాట సభ దృశ్యాలు మరువరానివన్నారు. అటువంటి గొప్ప నాయకుని పోగొట్టు కున్నామని అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు.

## తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త మృతికి నివాళి



**నారాయణవనం, జూలై 14 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలో కశింమిట్ట దళితవాడకు చెందిన తెలు గుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త కూలీ సుబ్రమణ్యం(60) అనా రోగ్యంతో సోమవారం సాయం త్రం మృతి చెందారు. సమా చారం తెలుసుకున్న చిత్తూరు ఉమ్మడి జిల్లాల జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్, టిడిపి సత్యవేడు నియోజకవర్గ బిఎల్‌ఎల ఇంచార్జ్జి కోనేటి సుమన్‌కుమార్ మంగళవారం ఉదయం పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం సుబ్రమణ్యం కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆయనతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.